తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :264 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 07 మంగళవారం జనవరి 2025 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690



### త్వరలో బుల్లెట్ ట్రైన్
# కల సాకారం :
## ప్రధాని నరేంద్ర మోదీ

**హైదరాబాద్, జనవరి 6 తెలుగు వెలుగు:**

భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు.

వివరాలు 2లో

### ఢిల్లీ సిఎం అతిషీ పై
# అనుచిత వ్యాఖ్యలు
## మీడియా ముందు భోరున విలపించిన అతిషి



**న్యూఢిల్లీ,జనవరి6తెలుగు వెలుగు:**

ఢిల్లీ సీఎం అతిశీ మీడియా ముందే భోరున విలపించారు. మాజీ ఎంపీ, కల్కాజీ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి తన తండ్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై సోమవారం ఆమె స్పందించారు. రమేష్ బిధూరి వ్యాఖ్యలపై అతిశీ మీడియాతో మాట్లాడుతూ.. నా తండ్రిని బీజేపీ నేత ఘోరంగా అవమానించాడని కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయాల కోసం బీజేపీ నేతలు దిగజారి పోతున్నారని.. రమేష్ బిధూరి వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని ధ్వజమెత్తారు.

వివరాలు 2లో

# చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం

## కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకానమి
## ప్రధాని మోడీకి సిఎం రేవంత్ వినత








**హైదరాబాద్,జనవరి6తెలుగు వెలుగు:**

కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం చర్లపల్లి టెర్మినల్‌ను ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొన్నా సిఎం రేవంత్.. ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. డ్రైపోర్టు ఇవ్వాలని ప్రధానిని కోరుతున్నాని అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి, మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

వివరాలు 2లో

# తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం
## లాయర్‌ను అడ్డుకోవడంపై కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్,జనవరి6తెలుగు వెలుగు:**

ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్ద తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టాన్ని గౌరవించే సాధారణ పౌరుడి ఏసీబీ కార్యాలయానికి వచ్చా. కానీ రాజ్యాంగ బద్ధంగా తనకు దక్కిన హక్కులను కాలరాసేలా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో భారత రాజ్యాంగం నడుస్తుందా లేదా రేవంత్ రాజ్యాంగం నడుస్తుందా అని ప్రశ్నించారు.

వివరాలు 2లో



### ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం
# రూ.5 వేలు చేయాలి
## ఆదాయ పరిమితిని రూ.10 లక్షలు పెంచాలి
### నిర్మలా సీతారమన్‌కు ట్రేడ్ యూనియన్ల వినతి

**న్యూఢిల్లీ,జనవరి6తెలుగు వెలుగు:**

ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలని ట్రేడ్ యూనియన్లు డిమాండ్ చేశాయి. సత్వరమే 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాయి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలు చేయాలని కేంద్రాన్ని ట్రేడ్ యూనియన్లు కోరాయి.

వివరాలు 2లో





### ఆర్థిక ఇబ్బందులు ఉన్నా
# పెట్టుబడి సాయం
## వ్యవసాయ భూములకే సాయం.. మంచి నిర్ణయం
### మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కితాబు

**హైదరాబాద్,జనవరి6తెలుగు వెలుగు:**

వివరాలు 2లో

### రేవంత్ రెడ్డి ప్రభుత్వం
# కక్ష సాధింపు చర్యలు
## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,జనవరి6తెలుగు వెలుగు:**



రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఇష్టా రాజ్యంగా చట్టబద్ధ సంస్థలను వాడుకుంటున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా తీసుకున్న నిర్ణయానికి కేటీఆర్‌పై కేసు పెట్టారని ఆరోపించారు. హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. చట్టాన్ని పోలీసులు గౌరవించడం లేదన్నారు. విచారణ సంస్థలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతిపక్షాల గొంతునొక్కడానికి కాంగ్రెస్ ప్రభుత్వం క్షుద్ర రాజకీయ క్రీడ ఆడుతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరోక్షంగా ఇచ్చే నజరానాలు, హోదాలు, తాయిలాలకు, ప్రలోభాలకు అధికారులు గురి కావొద్దన్నారు. చట్టబద్ధంగా పోలీసులు వ్యవహరించాలని హితవు పలికారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు తదితరులు ఉన్నారు.

### మెటాన్యూమోవైరస్ పై కేంద్రం
# కీలక ప్రకటన
## దీంతో భయపడాల్సిన పనిలేదన్న మంత్రి నడ్డా

**న్యూఢిల్లీ,జనవరి6తెలుగు వెలుగు:**



మెటాన్యూమోవైరస్ పై కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఈ వైరస్ గురించి ఎవరూ ఆందోళనపడొద్దని, ఇది కొత్త వైరస్ కాదని, దేశ ప్రజలు ప్రశాంతంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా అన్నారు. 2001లో తొలిసారి గుర్తించిన ఈ వైరస్ ప్రపంచ వ్యాప్తంగా చాలా ఏళ్లుగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని, ప్రజారోగ్యాన్ని కాపాడటానికి అవసరమైన చర్యలను అమలు చేస్తుందని ప్రజలకు హామీ ఇస్తూ నడ్డా ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇది కొత్త వైరస్ కాదని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేశారు.

వివరాలు 2లో

### బిఆర్ఎస్ శకం
# ముగిసింది
## వచ్చే ఎన్నికల నాటికి కనుమరుగు
### పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం

**ఆదిలాబాద్,జనవరి6తెలుగు వెలుగు:**

తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీనే ఉండదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారన్నారు.

వివరాలు 2లో



తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## లౌకికరాజ్యంలో పండుగలు
# ఎంతో ముఖ్యం

లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో కీలకంగా మారాయి. సుమారు 141 కోట్ల జనాభా గల భారతదేశం వంటి అతిపెద్ద దేశంలో లౌకికరాజ్యం సక్రమంగా నిలపడాలంటే పండుగలకు అధిక ప్రాధాన్యం ఇవ్వటం తప్పదు. స్వాతంత్ర్యం రాకమునపు కూడా భారతదేశాన్ని పాలించిన అనేక రాజులు, ఏకచక్రాధిపతులు కూడా పండుగలకు కొన్ని ఆంక్షలతో కూడిన అనుమతులు ఇచ్చేవారు. అప్పుడు లౌకికరాజ్యం లేదుకనుక నడిపోయింది. కానీ నేటి స్వాతంత్ర్య అనంతరం భారత్ అతిపెద్ద లౌకికరాజ్యంగా అవతరించింది. ఇందులో అనేక మతాలు, అనేక సంస్కృతులు మిళితమై ఉన్నాయి. అందుకనే ఏ పార్టీ పాలనలో ఉన్నా వారివారి మతాలకు సంబంధించిన పండగులకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ఎందుకంటే ఎక్కడైనా వారివారి మతాలకు సంబంధించిన పండుగలకు వారు స్వేచ్ఛగా నిర్వహించుకోలేరో అక్కడ లౌకిక రాజ్యం నిలపటానికే ఆస్కారమే లేదు. దీనిని గుర్తెరిన పాలకులు స్వాతంత్ర్యం అనంతరం ఎంతో జాగ్రత్తగా పండుగలకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ముఖ్యంగా భారత్ వంటి అతిపెద్ద దేశంంలో ప్రజలు కూడా కలిసిమెలిసి ఉంటున్నారంటే దానికి కూడా పండుగలే మరోకారణంగా చెప్పవచ్చు. హిందువులు, ముస్లిం, క్రైస్తవులు, బౌద్ధులు నిర్వహించుకునే వారివారి పండుగలే ఇతర మతస్తులు శుభాకాంక్షలు తెలపడటం, కలిసిమెలసి జరుపుకోవటం వల్ల ఇంత కాలంగా లౌకికరాజ్యంగా భారత్ నిలబడుతూ వస్తుంది. ఇందులో ఒక్క మతానికి సంబంధించిన పండుగలకు ప్రాధాన్యం ఇవ్వకున్నా, నిర్లక్ష్యం చేసినా అది లౌకికరాజ్యానికి బీటలు వారే పరిస్థితులు తీసుకొస్తుంది. ప్రపంచంలోని కొన్ని కొన్ని మతాలకు సంబంధించిన పండుగలకు కొన్ని ఆంక్షలు విధించారు. అప్పుడు ఆ దేశంలో ప్రజాస్వామ్యం నడుస్తున్నందన భావన మెల్లిగా సన్నగిల్లుతుంది. లౌకికరాజ్యంగా చెప్పబడదు. ముఖ్యంగా ముస్లిం పాలిత దేశాల్లో ఈవిధమైన ఆంక్షలు విధించడం వల్ల అక్కడ ప్రజాస్వామ్యానికి తీవ్ర భంగం వాటిల్లుతోంది. ఇక యూరపఁ లాంటి దేశంలోనూ అన్ని మతాలకు సంబంధించిన పండుగలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ వస్తున్నారు. అందుకనే రాజకీయ పార్టీలు కూడా ఇంతటి ప్రాధాన్యతమున్న పండగలను అవకాశంగా చేసుకొని వారి ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. ముఖ్యంగా మనదేశంలో కొన్ని పండుగలకు విగ్రహాలు కొనుగోలు చేసి ఇవ్వటం, ఇతర మతస్తులు నిర్వహించే పండుగలు దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం వంటివి కూడా చేస్తూ వస్తున్నారు. అయితే వారి ఉద్దేశం ఏదైనా పండుగలకు ప్రాధాన్యత ఇవ్వటం వల్ల ఇంత పెద్ద భారతదేశంలో ఐక్యతకు దారితీస్తుందనేది ఘంటాపథం చెప్పవచ్చు.

పండుగలు మన పూర్వీకుల నుంచి ఆనవాయితీ వస్తున్నాయి, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని చెబుతున్నామనే తప్ప మన లాంటి అతి పెద్ద దేశంలో లౌకికరాజ్యం నిలపడటానికి అనేక కీలకం. అందుకే ఇంత పెద్దదేశంలో అన్ని మతాలవారు స్వేచ్ఛగా, హాయిగా జీవించగలుగుతున్నారు. ఎప్పుడైతే వారి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని అక్కడ పాలకులపై వ్యతిరేకత ఏర్పడి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలతో అట్టుడికి ప్రజాస్వామ్యానికి పెద్ద ఆటంకంగా మారుతుంది. ఇది పాలకులు గుర్తుపెట్టుకున్నంత వరకు లౌకికరాజ్యం సాఫీగా సాగుతుంది. ఇకవేళ ఎక్కడైనా ఆంక్షలు వంటివి విధించడం, ఏ ఇతర పండగలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వంటికి జరిగితే మాత్రం మెల్లిమెల్లిగా లౌకికరాజ్యానికి బీటలు పడి దారి కూలిపోయేంత వరకు దారితీస్తుంది.

## చర్లపల్లి రైల్వే స్టేషన్
# ప్రారంభోత్సవం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోందని.. రీజనల్ రైల్ అవసరం కూడా ఉందన్నారు. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుందన్నారు. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. 1 ట్రిలియన్ ఎకానమి కాంట్రిబ్యూట్ చేసేందుకు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని ప్రధాన మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాగా.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. అలాగే జనవరి 7 నుంచి సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు- సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

## ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం
# రూ.5 వేలు చేయాలి

మొదటిపేజీ తరువాయి

2025-26 బడ్జెట్‌లో సూపర్ రిచ్‌పై ట్యాక్సులు వేయాలన్నాయి. ఈ మేరకు సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిగిన బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు.. పలు డిమాండ్లను కేంద్రం ముందుంచారు. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశాయి. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరాయి. సమావేశం అనంతరం యూనియన్ ప్రతినిధులు ఇదే విషయమై మీడియాతో మాట్లాడారు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ఆపాలని కేంద్రాన్ని కోరినట్లు టీయూసీసీ జాతీయ కార్యదర్శి ఎస్పీ తివారీ అన్నారు. ఈసారి బ్జడెట్‌లో సూపర్ రిచ్‌పై 2 శాతం అదనంగా ట్యాక్స్ వేసి.. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఆ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు సైతం సామాజిక భద్రత కల్పించాలని, వారికీ కనీస వేతనాలు కల్పించాలన్నారు. ఈపీఎస్ - 95 పెన్షన్ కింద ప్రస్తుతం చెల్లిస్తున్న కనీస పెన్షన్ రూ.1000 నుంచి రూ.5 వేలకు పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ (నార్త్ జోన్) పవన్ కుమార్ కోరారు. దాన్ని వీడిఏకు అనుసంధానం చేయాలని కోరారు. రూ.10 లక్షలకు వరకు ఆదాయపు పన్నును మినహాయించడంతో పాటు పెన్షన్ మొత్తంపై పూర్తిగా ఆదాయపు పన్ను తొలగించాలని కోరారు. ఏడో వేతన కమిషన్ ఏర్పాటు చేసి పదేళ్లు (2014లో) దాటిపోయిందని, 8వ వేతన కమిషన్‌ను సత్వరమే ఏర్పాటు చేయాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి స్వదేశ్ దేవ్ రాయ్ పేర్కొన్నారు. 1980ల్లో కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగుల సంఖ్య 21 లక్షలుగా ఉండగా.. 2023-24 నాటికి అది 8 లక్షలకు చేరడంపై ఆందోళన వ్యక్తంచేశారు.

## త్వరలో బుల్లెట్ ట్రైన్
# కల సాకారం :

మొదటిపేజీ తరువాయి

ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్య స్థానాలకు చేర్చుతున్నాయి. గడిచిన పదేండ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది. రైల్వే ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం

మొదటిపేజీ తరువాయి

ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. అయితే లీగల్ టీమ్‌తో రావడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు కేటీఆర్‌ను రోడ్డుపైనే అడ్డుకున్నారు. సుమారు 45 నిమిషాలపాటు అక్కడే ఉంచారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా లాయర్‌ను నాతో రావద్దని చెబుతున్నారు. నా లాయర్‌ను వెంటపెట్టుకుని విచారణకు వచ్చే అధికారం ఉందని అనుకుంటున్నా. భారత రాజ్యాంగం నడుస్తుందని అనుకుంటున్నా. కానీ తెలంగాణలో రేవంత్ రెడ్డి రాజ్యాంగమే నడుస్తుందని వాళ్లు అంటున్నారు. గతంలో తమ పార్టీ నాయకుడు పట్నం నరేందర్ రెడ్డిని విచారణ పేరుతో పిలిచి అసత్యాలతో కూడిన ఒక స్టేట్‌మెంట్‌ను మీడియాకి ఇచ్చారు. అదేవిధంగా ఇప్పుడు కూడా చేసే అవకాశం ఉంది. పోలీసులు నమ్మను. రాజమౌళి కంటే బాగా పోలీసులు స్క్రిప్టులు రాస్తున్నారు. హైకోర్టులో తీర్పు రిజర్వ్ చేశాక నన్ను విచారణకు పిలవాల్సిన అవసరం లేదు. అయినా ఇవాళ ఏసీబీ ఆఫీస్‌కు రమ్మన్నారు. నన్ను అడుగుతున్న సమాచారం మొత్తం ప్రభుత్వం వద్దే ఉంది. గతంలో ఒక మంత్రిగా ప్రభుత్వంలో నేను నిర్ణయం తీసుకున్నా. నావద్ద సమాచారం ఉందని అపోహ పడుతున్నారు. అపోహ పడుతున్న సమాచారం అంతా ప్రభుత్వం వద్దే ఉంది. నా వాదన ఇప్పటికే కోర్టులో చెప్పా. కోర్టు తీర్పు రిజర్వు చేసింది. హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతో ఏసీబీ ఆఫీసుకు వచ్చానని అన్నారు. అయినా తన వెంట న్యాయవాదులు ఉంటే ఈ ప్రభుత్వానికి సమస్య ఏంటో చెప్పాలి. లేదా ఒక పౌరుడిగా తనకు న్యాయవాదుల సహకారం తీసుకునే హక్కు లేదనే విషయాన్ని రాతపూర్వకంగా రాసి ఇవ్వాలి. ప్రస్తుతం విచారణ పేరుతో నన్ను ఇక్కడికి పిలిచి? నా ఇంటి పైన దాడులు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ దాడుల్లో రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏదైనా చట్ట వ్యతిరేకమైన వస్తువులను ఉంచే కుట్ర కూడా జరుగుతుంది. ఎన్ని దాడులు చేసినా, ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా ప్రభుత్వ వ్యతిరేక పోరాటం ఆపేది లేదు. రేవంత్ రెడ్డి నిన్న రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా కోత విధించి చేసిన ద్రోహం నుంచి ప్రజల దృష్టి మరలించేందుకే ఈ కుట్ర. ప్రజాక్షేత్రంలో రేవంత్‌ను వదిలే ప్రసక్తే లేదు. ఎన్ని రకాల అటెన్షన్ డైవర్షన్లు చేసిన కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టేది లేదు. నాకు ఏసీబీ ఇచ్చిన నోటీసులకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చేందుకు వచ్చాను . అయితే కనీసం లోపలికి వెళ్లేందుకు కూడా పోలీసులు అడ్డుకుంటున్నారు. కాగా, లాయర్‌తో విచారణకు హాజరు కావడానికి పోలీసులు అనుమతించకపోవడంతో అక్కడి నుంచి కేటీఆర్ వెనుతిరిగారు. తన స్పందనను రోడ్డుపైనే ఏసీబీ అధికారులకు అందించారు.

## ఢిల్లీ సిఎం అతిషీ పై
# అనుచిత వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

నా తండ్రి తన జీవితమంతా ఉపాధ్యాయుడిగా పని చేసి.. ఎంతోమంది పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్య నేర్పించారనే విషయం రమేష్ బిధూరికి చెప్పాలనుకుంటున్నా. ఇప్పుడు నా తండ్రికి 80 సంవత్సరాలు. రాజకీయాల కోసం 80 ఏళ్ల వృద్ధుడిని రమేష్ బిధూరి దుర్భాషలాడాడు. ఈ దేశంలో రాజకీయాలు ఇంత దిగజారిపోతాయని నేను ఎప్పుడూ అనుకోలేదు‘ అంటూ అతిశీ ఎమోషనల్ అయ్యారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అతిశీ కల్కాజీ అసెంబ్లీ స్థానం నుండి బరిలోకి దిగుతోన్న విషయం తెలిసిందే. అతిశీకి పోటీగా కల్కాజీ నుంచి రమేష్ బిధూరి బీజేపీ అభ్యర్థిగా పోటీకి నిలబడ్డారు. ఈ క్రమంలోనే రమేష్ బిధూరి కల్కాజీలో ప్రచారం నిర్వహిస్తూ అతిశీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకు అతిశీ మ్లంగ÷నాగా ఉన్న ఆమె.. ఇప్పుడు అతిషి ఇప్పుడు సింగ్?గా మారిందని.. రాజకీయాల కోసం అతిశీ తన తండ్రిని కూడా మార్చేసిందని.. ఇది ఆమ్ ఆద్మీ పార్టీ లక్షణాన్ని ప్రతిబింబిస్తోందని రమేష్ బిధూరి వ్యక్తిగత విమర్శలు చేశారు. అంతేకాకుండా.. 2001లో భారత పార్లమెంట్?పై దాడికి పాల్పడిన ఉగ్రవాది అఫ్జల్ గురును క్షమించాలని ఆమె తల్లిదండ్రులు క్షమాభిక్ష పిటిషన్‌ను సమర్పించారని ఆయన ఆరోపించారు. అతిశీ కంటే ముందుగా రమేష్ బిధూరి కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీపైన ఇలాగే అనుచిత వ్యాఖ్యలు చేశారు. తనను ఎన్నికల్లో గెలిపిస్తే.. కల్కాజీలో రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల్లా నున్నగా చేస్తానని షాకింగ్ కామెంట్స్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తోన్న రమేష్ బిధూరిపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా
# పెట్టుబడి సాయం

మొదటిపేజీ తరువాయి

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పెట్టుబడి సహాయం పెంచడానికి ధైర్యం కావాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇవ్వడం మంచి నిర్ణయమని అన్నారు. రేవంత్ ప్రభుత్వ పనితీరుపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. తనకు ఫార్ములా రేసుల గురించి ఎలా తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థమైందని తెలిపారు. ప్రభుత్వం ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. ఆర్థిక పరిస్థితి వల్ల చేయలేకపోతున్నామని ప్రజలకు వివరిస్తే అర్థం చేసుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేదని చెప్పారు. దళితులకు మూడు ఎకరాల భూమి విషయంలో బీఆర్ఎస్ చేతులు ఎత్తేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం అభినందనీయమని అన్నారు. జైపాల్ రెడ్డి పేరు పెట్టడానికి కొందరు వ్యతిరేకించడం సరైంది కాదని చెప్పారు. నూటికి నూరు శాతం ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వాలు ఇప్పటిదాక లేవు అని తెలిపారు. సేద్యయోగ్యమైన భూములకే పెట్టుబడి సహాయం ఇవ్వాలని తాను కూడా సూచించానని అన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లకు, గుట్టలకు, రోడ్లకు రైతుబంధు తొలగించాలని ప్రభుత్వానికి సూచించామని అన్నారు. అసెంబ్లీకి రావడం రాకపోవడం కేసీఆర్ ఇష్టమన్నారు. తమపై అక్రమ కేసులు పెడుతున్నారని అంటున్న వాళ్లే ప్రభుత్వానికి గ్రిప్ రాలేదు అంటున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలపై కమిషన్లు వేసి ఆరు నెలలే అయింది. అప్పుడే రిజల్ట్ ఎలా వస్తుందని అన్నారు. ఏపీ ప్రభుత్వంపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. టీటీడీ దర్శనాలకు తెలంగాణ ప్రజాప్రతినిధుల లెటర్స్ అనుమతించినందుకు ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఒక ప్రభుత్వం ఆపిన పక్రియను కొత్త ప్రభుత్వం అనుమతివ్వడం అభినందనీయమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

## మెటాన్యూమోవైరస్ పై కేంద్రం
# కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి

ఇది 2001లో మొదటిసారిగా గుర్తించబడింది, ఇది చాలా సంవత్సరాల నుండి ప్రపంచం మొత్తం వ్యాపిస్తోంది. గాలి ద్వారా, శ్వాస ద్వారా వ్యాపిస్తుంది. ఇది అన్ని వయసుల వ్యక్తులను ప్రభావితం చేస్తుంది. శీతాకాలం, వసంత ఋతువులో ఈ వైరస్ ఎక్కువగా వ్యాపిస్తుంది‘ అని జేపీ నడ్డా చెప్పారు. కర్ణాటక, గుజరాత్‌లకు చెందిన ముగ్గురు పిల్లలకు ఊఒఖ పాజిటివ్ అని తేలిన తర్వాత జేపీ నడ్డా నుంచి ఈ ప్రకటన వచ్చింది. భారత ఆరోగ్య సంస్థలు పరిస్థితిని చురుకుగా పర్యవేక్షిస్తున్నాయని నడ్డా చెప్పారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ , నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ చైనా ఇతర దేశాల పరిణామాలను నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపారు. దేశంలో శ్వాసకోశ వైరల్ ఇన్ఫెక్షన్ల గణనీయమైన పెరుగుదల లేని కేంద్రమంత్రి చెప్పారు.

# బిఆర్ఎస్ శకం ముగిసింది

మొదటిపేజీ తరువాయి

తండ్రీకొడుకులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని పేర్కొన్నారు. దొరికిపోయిన దొంగ కేటీఆర్ అని.. ఆయన జైలుకు పోక తప్పదని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో దోపిడీకి అసలు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వారికి శిక్ష తప్పదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో పెద్ద క్రైమ్ చేశారని.. కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని పూడ్చేపనిలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. అధికారం కోల్పోయిన అక్కసుతో దారుణంగా మాట్లాడుతున్నారు. ఒక్క కుర్చీ కోసం ముగ్గురు కొట్లాడుతున్నారు. అధ్యక్ష పదవి కోసం ఆ ముగ్గురు పోటీ పడుతున్నారు. హరీశ్ రావు వేరే పార్టీ చూసుకోవాల్సిందే. ఈ-కారు రేస్‌లో కేటీఆర్ అడ్డంగా దొరికారు. పనికి రాని కేసు అంటూనే కేటీఆర్ ఎందుకు బయపడుతున్నారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు. ప్రపంచంలోనే అత్యంత ప్రజా ధనం దుర్వినియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం. వాళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదు. ఫాంహౌస్‌కు పరిమితం అయినా కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా అవసరమా.. బీజేపీ మతం పేరిట ఓట్లు అడుగుతుంది. కులం, మతం పేరిట ఓట్లు అడగడం వల్ల రాబోయే తరాలు ఇబ్బంది పడతారు.‘ అని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఒక్కరోజే రూ.700 తగ్గిన బంగారం..
## వెండికీ హాల్ మార్కింగ్..!

తెలుగు వెలుగు ప్రతినిధి

దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం తులం బంగారం ధర రూ.700 తగ్గి రూ.79,000లకు పడిపోయింది. శుక్రవారం పది గ్రాముల బంగారం (24 క్యారట్లు) ధర రూ.79,700 వద్ద స్థిర పడింది. మరోవైపు, కిలో వెండి ధర రూ.300 వృద్ధితో రూ.90,700లకు చేరుకుంది. శుక్రవారం కిలో వెండి ధర రూ.90,400 వద్ద ముగిసింది. సోమవారం 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 తగ్గి రూ.78,600 పలికింది. శుక్రవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం రూ.79,300 వద్ద స్థిర పడింది.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.247క్షీణించి, రూ.77,070 పలికింది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.479 పతనమై రూ.89,700 వద్ద ముగిసింది. ఇదిలా ఉండగా, కన్జూమర్ డిమాండ్లకు అనుగుణంగా వెండి, వెండి ఆభరణాల విక్రయంపై హాల్ మార్కింగ్ తప్పనిసరి చేసే విషయమై సంబంధిత వాటాదారులతో సంప్రదించి చర్య తీసుకోవాలని బ్యూరో ఆఫ్ స్టాండర్డ్ ఇండియా (బీఎస్ఐ)ని కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఆదేశించారు.మరోవైపు, అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ కామెక్స్‌లో ఔన్స్ బంగారం 0.18 శాతం పుంజుకుని 2,659.60 డాలర్లు పలికింది. ఔన్స్ బంగారం 30.87డాలర్లకు చేరుకుంది. హాలీడే సీజన్ నేపథ్యంలో గత 20 ఏండ్ల తర్వాత జనవరిలో బంగారం ఆభరణాలకు డిమాండ్ పెరిగిందని జ్యువెల్లరీ ఆభరణాల వ్యాపారులు చెప్పారు.



# నూతన ఎలక్ట్రికల్ బస్సుల ప్రారంభించిన

రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**వరంగల్ జిల్లా ప్రతినిధి**
**తెలుగు వెలుగు**



వరంగల్ కీ 112 ఎలెక్ట్రిక్ బస్సులను కేటాయించిన ప్రభుత్వంమొదటి దశగా సోమవారం రోజున 50 ఎలెక్ట్రిక్ బస్సులను హనుమకొండలోని హయగ్రీవ చారి గ్రౌండ్ లో మంత్రులు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అటవీ,దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి ప్రారంబోత్సవంలో వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం అశోక హోటల్ జంక్షన్ రోడ్ లో నీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పై పిల్లలకు అవగాహన కల్పించే పార్కు శంకుస్థాపన మరియు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వరంగల్ కీ ప్రభుత్వం 112 ఎలెక్ట్రిక్ బస్సులను కేటాయించిందని, సంక్రాంతి లోపు మరో 25 బస్సులను ప్రారంబిస్తామని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, మహిళలు 4350కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని ఉచితంగా వినియోగించుకున్నారని, ఆర్టీసీ ఉద్యోగులు నిరంతరం శ్రామిస్తున్నారని అన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యోగులకు 2013 లో బాండ్లు ఇచ్చామని, 21శాతం పీఆర్సీ కుడా ఇచ్చామని, కారుణ్య నియామకాలను కుడా చేపట్టామని, ఇప్పుడు 3 వేల ఉద్యోగాలకు నియామకాలను చేపడుతున్నామని తెలిపారు. ఆర్టిసిని కాపాడుకొని ముందుకు తీసుకెళ్ళాల్సిన భాధ్యత మన అందరిపైన ఉందని అన్నారు. ఆరోగ్యశ్రీని 5-10 లక్షలకు పెంచామని, 200 ఉనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కీ గ్యాస్, 2 లక్షల ఋణమాఫీ, 40 శాతం డైట్ చార్జీలను పెంచామని, సన్న వడ్లకు 500 బోనస్, 5 వేల కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ కడుతున్నామని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఏకరాకు రైతు భరోసా ఇస్తున్నామని, భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ కానుక కింద 12 వేల రేపాయాలను ఆర్థిక సహాయం ఇస్తున్నామని, ఈ జనవరి 26 నుండి



కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్ సి బస్వరాజు సారయ్య , వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి , రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ , వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియు రోడ్డు రవాణా సంస్థ అధికారులు, జిల్లా కలెక్టర్ లు పి.ప్రావీణ్య, శ్రీమతి సత్యశారద, ఎన్పీడీసీఎల్ చైర్మన్ తదితతరులు పాల్గొన్నారు.

# ధని లోన్ యాప్ ఆన్లైన్ ద్వారా 2 కోట్లు కాజేసిన

సైబర్ నేరగాళ్ల ముఠా పట్టివేత.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి జనవరి 6**
**తెలుగు వెలుగు న్యూస్**



వనపర్తి జిల్లా ఆన్లైన్ ద్వారా ధని యాప్ పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు అమాయకులకు ఫోన్ లు చేసి మీకు లోన్ సాంక్షన్ అయ్యిందని ఇన్స్యూరెన్స్ ప్రాసెసింగ్ ఫీజు పేరుతో కోట్ల రూపాయలు టోకరా పెట్టారు. సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐ పి ఎస్ విలేకరుల సమావేశంలో సైబర్ క్రైమ్ వివలాలు వెల్లడించారు. వనపర్తి టౌన్ కు చెందిన తోగుట రాజు వయసు 43 సంవత్సరాలు, వృత్తి మెకానిక్, నివాసం ఇంటి నెంబర్ 1-96/1 బాలనగర్, వనపర్తి టౌన్, తేది 17.12.2024 రోజు మధ్యాహ్నం 12:48 గంటల సమయంలో అతను ఫేస్ బుక్ చూస్తుండగా,ధని ఫైనాన్స్ లోన్ యాప్ ప్రకటనల పేజీ ను టచ్ చేయగా అతనికి ఒక అజ్ఞాత వ్యక్తి కాల్ చేసి మేము ధని ఫైనాన్స్ నుంచి మాట్లాడుచున్నాము మీకు ఏమైనా లోని కావాలనా అని అడిగినారు. అందుకు అతను 3 లక్షల రూపాయలు కావలెను అన్నాడు. మూడు లక్షల లోను ఇస్తాము దానికి ప్రతి నెల 8860 రూపాయలు కట్టాలి అన్నారు. ఈ విధంగా 36 నెలలు కట్టాలి అన్నారు. కొద్దిసేపటికి స్కానర్ పంపియగా అతని కొడుకు టి అరవింద్ ఫోన్ పే నుండి ఇన్సూరెన్స్ కొరకు అని మొదటగా 6,850/-లు ధర్మేంద్ర కుమార్ పేరు పై స్కానర్ ద్వారా పంపించినాడు మరికొద్ది సేపటికి 8860/- రూపాయలు పైన ఉన్న స్కానర్ కు పంపించినరు, దానికి ఒక ఐడి నెంబర్ వచ్చినది, ఇట్టి మొత్తం నైట్ వరకు అకౌంట్ లో జమ అయిపోతది అన్నారు. నైట్ వరకు వేచి చూసిన తర్వాత అకౌంట్ లోకి ఎలాంటి లోని డబ్బు రానాందుకు అతను 8:30 గం ల సమయంలో వారికి ఫోన్ చేసినాడు. ఎలాంటి సమాధానం లేదు. మరుసటి రోజు ఉదయం10 గం,లకు వారికి ఫోన్ చేయగా మీరు మరికొన్ని డబ్బులు వేయమని అన్నారు. వెంటనే వారికి అనుమానం వచ్చి తదుపరి డబ్బులు కట్టలేదు. ఇట్టి ఆన్లైన్ మోసం వలన వారు మోసపోయిన మొత్తం డబ్బులు 15,710/- రూపాయలు మొదట వారు ఎం సి ఆర్ పి(1930) నందు రిపోర్ట్ చేసి, తేదీ 21-12-2024 రోజు వనపర్తి టౌన్ పిఎస్ కి వచ్చి మోసం చేసిన తెలియని వ్యక్తి పై చట్టపరమైన చర్య తీసుకొన గలరని రిపోర్ట్ చేసినారు, సదరు వనపర్తి పోలీసు వారు ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 341/2024 అండర్ సెక్షన్ 318 (4) బిఎన్ఎస్ సెక్షన్ 66 (డి) ఐ టి యాక్ట్ సదరు ముద్ర %డ% ధని లోని యాప్ ల ద్వారా మోసపోయిన సైబర్ ఫిర్యాదులు రాష్ట్ర స్థాయిలో పెద్ద మొత్తం లో నమోదు కాగా, ఇట్టి ఫిర్యాదుల విచారణలో భాగంగా వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసు విచారణను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, షికా గోయల్, డిసిపి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్,ఐ పి ఎస్ అధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డి.ఎస్.పి ఎన్ బిరత్నం ఎస్ఐపి రవి ప్రకాష్ వనపర్తి సిఐపి కృష్ణయ్యా వనపర్తి టౌన్ ఎస్ఐపి శ్రీహరి ప్రసాద్ జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో జిల్లా పోలీసు సిబ్బంది ఉమ్మడిగా దర్యాప్తు చేసి నిన్న అంటే తేదీ 5-1-2024 నాడు 35 మంది సైబర్ నేరస్తులను గుర్తించినారు, వారిలో ఈ క్రింది 7 మందిని ఆరెస్ట్ చేసినారు. 1.సోడే కృష్ణ కుమార్ చింటూ తండ్రి నర్సింహా, వయస్సు:23 కులం: బోయ, వృత్తి బీ డ్రైవర్, వనపర్తి జిల్లా, గోపాల్పేట మండలం మున్ననూర్ గ్రామం..కొత్త ఆంజనేయులు తండ్రి శ్రీనివాసులు వయస్సు :23 సం" రాలు,కులం బోయ వృత్తి డ్రైవర్ నివాసం మున్ననూరు గ్రామం. గోపాల్పేట మండలం వనపర్తి జిల్లా 3.జనుంపల్లి నితీష్ కుమార్ రెడ్డి తండ్రి తిరుపతి రెడ్డి, వయస్సు 24 సంవత్సరాలు, తారాగణం రెడ్డి వృత్తి ప్రైవేట్ ఉద్యోగం వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం మున్ననూర్ గ్రామం 4.ఆగుపోగు మహేష్ తండ్రి నడిపి మన్యం వయస్సు 23 కులం %ాజ% మాదిగ వృత్తి పెయింటర్ నివాసం గాంధీనగర్ వనపర్తి పట్టణం 5.సోడే భాను తండ్రి బాలపీర్ వయస్సు 25 సంవత్సరాలు కులం బోయ వృత్తి గోపాల్పేట మండలం రియో ??మున్ననూర్ గ్రామం ప్రైవేట్ ఉద్యోగి 6.దోసల నవీన్ కుమార్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి, వయస్సు 26 సంవత్సరాలు కులం: రెడ్డి, వృత్తి ప్రైవేట్ ఉద్యోగి రియో ??మల్లాయిపల్లి గ్రామం, పాన్ గల్ మండలం, వనపర్తి జిల్లా. 7.మోరెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి తండ్రి దేవేందర్ రెడ్డి వయస్సు 26 సంవత్సరాలు, కులం రెడ్డి, వృత్తి ప్రైవేట్ ఉద్యోగి నివాసం హౌసింగ్ బోర్డ్ కాలనీ, గద్వాల్ పట్టణం వారందరిని అరెస్ట్ చేసి




విచారించగ వారు ఇప్పటి వరకు కోలకతా ఢిల్లీ పాట్నా లలో ఉంటూ అంకిత్ రాహుల్ పంకజ్ వారి సహయచేరులు చెప్పినట్లుగా సైబర్ నేరాలకు పాల్పడుతూ డబ్బులు సంపాదించినారు అట్టి మొత్తం డబ్బులను వారి విలాస వంతమైన జల్సాలకు వాడుకున్నారు. వారు మోసం చేసి అమాయకుల వద్ద నుంచి సేకరించిన డబ్బులు మొత్తంలో నుంచి అంకిత్ రాహుల్ పంకజ్ లు వారి వాటా కింద 20% నుండి 30% డబ్బులు మాత్రమే వారికి ఇచ్చేవారు మిగిలిన డబ్బులను వారికి వసతులు కల్పించి సెల్ ఫోన్ లు ల్యాప్ టాప్ ఇతర సౌకర్యాలు కల్పించినందుకు అని చెప్పి వారే తీసుకునేవారు అక్రమంగా ముద్రా లోని %డ% ధని లోన్ యాప్ ల ద్వారా సేకరించిన కస్టమర్ల వివరాలు పేరు ఫోన్ నెంబర్ చిరునామా ఈమెయిల్ అప్లికేషన్ చేసుకున్నా తేదీ, ఎంత లోన్ కావాలి అనే తదితర వివరాలు) కలిగిన ఎక్సెల్ ఫైల్ ను పై వారి నుండి తీస్కోని వారు ఏర్పాటు చేసిన రూంస్ నందు వుంటూ వారి దగ్గర ఉన్న ఫోన్స్ తో డాటా లో ఉన్న కస్టమర్లకు ఫోన్ చేసి వారికి లోన్ సాంక్షన్ చేస్తానని నమ్మించి వారి ఇన్సూరెన్స్ టిడిఎస్ జిఎస్టి ఫైల్ క్లోజింగ్ చార్జెస్ ప్రాసెసింగ్ చార్జెస్ డాక్యుమెంట్ చార్జెస్ అని చెప్పి దాదాపుగా 10,000/- నుండి 40,000/- రూపాయలు తీసుకొని వారికి లోన్ సాంక్షన్ అయింది అని ఒక ఫేక్ డాక్యుమెంట్ పంపే వారము,సాయంత్రం వరకు కస్టమర్లకు ఫోన్ చేసి, తరువాత ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేసేవారము. బాధితుల నుండి కొట్టేసిన డబ్బులో పై భీహరిస్ 70% తీసుకొని, తన వంతుగా 25% ఉంచుకొని, మిగతా 30% డబ్బులు తన టీం. అందరికీ కమిషన్ రూపంలో డబ్బులు ఇచ్చేవాడు,వీరందరూ రెండు తెలుగు రాష్ట్రాలలో అందాజ 10000-15000 వేల మందికి ఫోన్ చేసి మోసాగించాలని చూశారు కానీ, దాదాపు1000 మందిని మోసగించి, దాదాపు 2 కోట్ల రూ"2,00,00,000/- కాజేసినారు. అయితే వీరికి వాటా గా వచ్చిన దాదాపు 50 లక్షల రూపాయలను వారి విలాస జీవితాలకు ఖర్చు చేసినారు విమానాలలో తిరగటం బార్ అండ్ రెస్టారెంట్స్ కు వెళ్ళటం విహార యాత్రలు చార్ ధాం తీర్థ యాత్రలు తిరగటం చేసినారు. మోస పూరితంగా సంపాదించిన ధనాన్ని వీరు తమ విలాసాలకు దూరాల వాట్లకు వినియోగించారు.వారి వద్ద నుండి మొత్తం 6 మొబైల్ ఫోన్ 4 బైకులు స్వాధీన చూసుకున్నారు వీటి మొత్తం విలువ దాదాపు రూ. 4,00,000/- వుంటుంది. వీరిని అరెస్ట్ చేసి కోర్టు నందు ప్రవేశపెట్టారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబర్చిన సైబర్ క్రైమ్ డిఎస్పీ రత్నం ఎస్సై డిసిఆర్బి ఎస్సై,రవి ప్రకాష్, సైబర్ క్రైమ్ కానిస్టేబుళ్లు నగేష్,సత్యం విజయ్ పోలీసు సిబ్బందిని క్యాష్ రివార్డ్ తో ఎస్పీ ప్రత్యేకంగా అబినధించారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరా రెడ్డి వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరా రావ్ సైబర్ క్రైమ్ డిఎస్పీ రత్నం డిసిఆర్బి డిఎస్పీ ఉమా మహేశ్వర రావ్ స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్ వనపర్తి సీఐ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో చైనా మంజా నిషేదం

నిబంధనలకు విరుద్ధంగా చ్కెనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు..

.జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు,

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో చైనా మాంజ పై నిషేధం విధించారు జిల్లా లో ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని లిజిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఒక ప్రకటనతో తెలిపారు.రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, న్కెలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చ్కెనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడం తో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని , చ్కెనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు.



# రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర కబడ్డీ పోటీలలో సంగారెడ్డి జిల్లా నుంచి ప్రతినిత్యం వహించి రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభను కనబరిచిన అక్షయ్

**సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

జనగామ జిల్లాలో నిర్వహించిన 50 వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర కబడ్డీ పోటీలలో సంగారెడ్డి జిల్లా నుంచి ప్రతినిత్యం వహించి రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభను కనబరిచిన అక్షయ్ ఈనెల 8 నుంచి 11 వరకు హరిద్వార్, ఉత్తరాఖండ్, లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యరు వారికి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, అధ్యక్షులు ముక్తార్ జానీ, ఆర్గనైజ్ సెక్రెటరీ శివయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కమిటీ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు, మరియు ఇండియా కోచ్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.



# మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే సమ్మెకు సిద్ధం

పెరిగిన వేతనం కార్మికులందరికీ అమలు చేయాలి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని పెరిగిన వేతనం కార్మికులందరికీ అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని ఈరోజు సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో రవీందర్ రెడ్డి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగాసీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎమ్ఆర్, ఫిక్స్ ఢ్ ఫే, తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని, రెండవ పిఆర్సి లో కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించాలని, ఆలోపు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా రూ.21,000/- ల వేతనం అమలు చేయాలని, కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసి ఈఎస్ఐ పీఎఫ్ లలో జరుగుతున్న అవకతవకలను నివారించాలని, కార్మికులందరికీ వారాంతపు సెలవులను మరియు లేబర్ డిపార్ట్మెంట్ ప్రతిపాదించిన జాతీయ సెలవులన్నింటిని కార్మికులందరికీ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కొత్త కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు అమలు చేసి క్రమం తప్పకుండా ప్రతి నెల ఇవ్వాలని, కార్మికుల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.పై సమస్యల పరిష్కారం చెయ్యకపోతే నిరవధిక సమ్మె నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ యూనియన్ నాయకులు రాజు కృష్ణ సంగమేశ్వర్ ఆంజనేయులు రవి జనార్ధన్ గోవర్ధన్ సాయిలు తదితరులు పాల్గొన్నారు





## కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పై భాజపా నాయకుడు రమేశ్ బిధూడీ వ్యాఖ్యలను ఖండించిన

### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు

**తెలుగు వెలుగు ప్రతినిధి**



కాంగ్రెస్ ఎంపీ. ప్రియాంకాగాంధీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రమేశ్ బిధూడి ప్రచారంలో వెంటనే క్షమాపణ చెప్పాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయినవేణుడిమాండ్ చేశారు "అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని రహదారులను ప్రియాంకాగాంధీ బుగ్గల్లా తీర్చి దిద్దుతాం" అని బీజేపీ నేత వ్యాఖ్యానించారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. బీజేపీ నాయకుల కు మహిళలను కించపరచడం అలవాటు గా మారిందని ఆయన విమర్శించారు.

## గౌతం మోడల్ స్కూల్ లో కరాటే బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్

**తెలుగు వెలుగు ప్రతినిధి సిద్దిపేట 2025 జనవరి 06**

ఇటీవల ఆదివారం రోజున సిద్దిపేట గౌతం మోడల్ స్కూల్ లో త్రినేత్ర శోటోకాన్ కరాటే అసోసియేషన్ చీఫ్ ఎగ్జామినర్ కెమ్మసరం మదు బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్ నిర్వహించారు ఇందులో భాగంగా సిద్దిపేట సీనియర్ కరాటే మాస్టర్ మదు చేతులమీదుగా శిక్షణ పొందిన 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు అర్హులైన విద్యార్థులకు ఎల్లో, ఆరంజ్,గ్రీన్, వంటి పలు బెల్టులు విద్యార్థులు సాధించారు. ధర్మ సమాజ్ పార్టీ అధినేత రవి బాబు కానిస్టేబుల్ సుమలత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రవి బాబు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన శరరిక ధృఢ్వత్వం పెరుగుతుంది అన్నారు. అనంతరం త్రినేత్రం షోతోకన్ బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్స్ మదు విద్యార్థులకు అందచేశారు.



## కూసుమంచిలో వేగవంతంగా ఇందిరమ్మ మోడల్ ఇళ్ళు నిర్మాణం..

### నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

**కూసుమంచి, జనవరి 6: తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంను అమలు చేయగా, కూసుమంచి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ మోడల్ ఇళ్ళు నిర్మాణ పనులు షర వేగంగా జరుగుతున్నాయి..సోమవారం ఆ పనులను కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు, మహ్మద్ హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, కంచర్ల జీవన్ రెడ్డి, పోటు లెనిన్, కొండా శ్రీనివాస్ రావు, బానోతు బాసు నాయక్, మంచానాయక్, నాగయ్య, శేకర్ రెడ్డి మోడల్ ఇంటిని పరిశీలించారు. అక్కడ పనులు చేస్తున్న వారితో మట్లాడారు. కొన్ని సూచనలు చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. అతి త్వరలోనే గౌరవ రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి పర్యటన ఉంటుందని, జనవరి 10 నాటికి ఇళ్ళు నిర్మాణం పూర్తి కావాలని బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్ అధికారులకు, కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి కి సూచించారు. సంక్రాంతి పండుగ లోపు మోడల్ ఇంటిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అతి త్వరలోనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇంటిని అద్భుతంగా నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు హాజరైయ్యారు.



## కొల్లూరు గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 2025 జనవరి 6**

కొల్లూరు లో రాజు గౌడ్ స్వామి అయ్యప్ప పడిపూజ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజి రెడ్డి మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి , మరియు జి మల్లేష్ , లక్ష్మణ్ గౌడ్ , శేఖర్ గౌడ్ , శ్రీనివాస రావు , తదితరులు పాల్గొన్నారు.









## ప్రతి కార్మికుడికి ఇందిరమ్మ ఆత్మీయ భృతి కల్పించాలి

### కుటుంబానికి కాదు కూలి చేసే ప్రతి కార్మికుడికి ఇందిరమ్మ ఆత్మీయ భృతి ఇవ్వాలి.

### తిమ్మిడి హనుమంతరావు

### ఎ,కె,కె,ఎం,ఎస్ జిల్లా కార్యదర్శి డిమాండ్.

**తెలుగు వెలుగు కూసుమంచి**

అసెంబ్లీ ఎన్నికల లోరేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల ప్రణాలికలో అనేక వాగ్దానాలు చేసి అధికారం లోకి వచ్చి ఇచ్చిన హామీ లు తుంగలో తొక్కుదుందని %ఖఅజా-ఎఎం% ఖమ్మం జిల్లా అధ్యక్షులు రేపాకల శివలింగం, ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు దూయ్యాబట్టారు. 04-01-2025 న మంత్రివర్గం తీర్మానల్లో హామీలను విస్మరించారాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరాలనికి జీవన భృతి 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చి గెలిచినా ఒక సంవత్సరంకు "చావు కబురు సల్లగా చెప్పినట్టు "కూలీ చేసే కార్మికుడి కాకుండా భూమిలేని కుటుంబానికి ఇస్తామని ప్రకటించడం శోచనియమన్నారు. రాష్ట్రం లో 60 లక్ష ల మంది కూలి పనిచేస్తుంటే వారందరికీ ఇవ్వకుండా 10-12 లక్షల మందికి ఇచ్చి చేతులు దులుపు కోవాలని చూస్తోందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ ప్రకటన తో రాష్ట్రము లో 60లక్షల మంది కూలీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా 15 వేలకు కాకుండా 12వేల కుదించడం అన్యాయం, మోసమని అదే సమయంలో కౌలు రైతులకు ఇచ్చిన హామీని సైతం తుంగలో తొక్కారని అన్నారు. రైతులకు మోసం చేయడమేనని., అందుకుగాను తక్షణమే రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణచెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. రైతు భరోసా 15000 అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తానని ప్రకటించి ఇంకా 15 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయకుండా రేపు మాపంటూ కాలం గడుపుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు..రుణమాఫీ కాని వారందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని..రైతు కూలీలకు .. మూడు ఎకరాల లోపు ఉన్న ప్రతి కార్మిడికి 12 వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు. కౌలు రైతులకు రైతు భరోసాని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నేటికీ ప్రజా పాలన సంవత్సరం పూర్తవుతున్న దరఖాస్తు పెట్టిన ఇంతవరకు అవి పరిష్కరించలేదని ఇప్పటికైనా వెంటనే



పరిష్కారం చేయాలని వారు అన్నారు.. తిమ్మిడి హనుమంతరావు . జిల్లా ప్రధాన కార్యదర్శి. .. ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కమిటీ

## విద్యార్థినిల జీవితాలతో చెలగాటం ఆడిన సి,ఎం,ఆర్ ఇంజనీరింగ్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

### - ఎస్ఎఫ్ఐ డిమాండ్...

**తెలుగు వెలుగు ప్రతినిధి 2025 జనవరి 06**



ఓయూ విద్యార్థి నాయకులు పాలడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మాయిల వీడియోస్ బయటికి రాకుండా టెలిఫోన్లో రికార్డ్ చేసిన వీడియోలను డిలీట్ చేసి భవిష్యత్తులో అమ్మాయిలకు భద్రత కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.- విద్యార్థినుల ప్రైవేట్ వీడియోలు పెట్టుకుని బ్లాక్ మెయిల్ చేసిన చైర్మన్ గోపాల్ రెడ్డి ని, వార్డెన్ ప్రీతి రెడ్డిని రిమాండ్ కి తరలించాలి.- ప్రైవేటు వీడియోల రికార్డింగ్ పై సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించి అమ్మాయిలకు భద్రత కల్పించాలి.- ప్రైవేటు వీడియోల రికార్డింగ్ కేసులో నిందితులను అరెస్టు చేయడాన్ని విద్యార్థుల పోరాటం ఫలించింది విద్యార్థుల పోరాటానికి ఎస్ఎఫ్ఐ అభినందనలు తెలుపుతుంది..దుండగుల అరెస్టుని స్వాగతిస్తున్నాము. సి ఎం ఆర్ కళాశాలలో అమ్మాయిల ప్రైవేటు వీడియోలు చిత్రీకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ రెండు రోజులు పాటుగా అమ్మాయిలతో పాటు ఎస్ఎఫ్ఐ పోరాటం నిర్వహించింది. దుండగులను పోలీస్ యంత్రాంగం అరెస్టు చేసేదాన్ని సంతోషిస్తున్నాము.

## నామకరణ మహోత్సవంలో పాల్గొన్న

### మాజీ ఎమ్మెల్యే

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన సాయిరాం గారి మనుమని నామకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారుని ఆశీర్వదించిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితోపాటు మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మాజీ ఎంపిటీసీ శ్రీనివాస్ గౌడ్, నాయకులు మోహన్ సాగర్, చంద్రప్ప స్వామి, సాయిలు, లక్ష్మణ్ సాగర్, దాడే ఎల్లయ్య,సెక్రెటరీ పవన్, రిటైర్డ్ హెచ్ఎం అంజయ్య సార్ తదితరులు ఉన్నారు.



## మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్

## నూతన కమిటీ ఎన్నిక

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూసుమంచి: తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) సమావేశం సోమవారం కూసుమంచి లో సంఘం జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మధ్య భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ.. కార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను, అదేవిధంగా 9,10 తరగతుల అల్పాహార బిల్లులు వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి 30 రూపాయలు చెల్లించి కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల కమిటీని ఎన్నుకున్నారు.

**కమిటీ ఎన్నిక**

సంఘం మండల అధ్యక్షులుగా నెల్లూరు కోటమ్మ, ప్రధాన కార్యదర్శిగా మండవ కృష్ణకుమారి, ఉపాధ్యక్షులుగా చిలక బత్తిని సునీత, పార్వతి, సహాయ కార్యదర్శిలుగా మల్లీశ్వరి, వంకా లక్ష్మీ బయమ్మ, నిర్మల. కోశాధికారిగా కంది నందిని మండల కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి, బోడమ్మ, మల్లమ్మ, లక్ష్మి, జ్యోతి, శాంతమ్మ, సుగుణ, వీరమ్మ, చావాలి, సునీత, రాములమ్మ, పుష్ప, లక్ష్మీ బయమ్మ, మండవ కళ్యాణి, జడ్ పూల శాంతమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నెల్లూరి కోటమ్మ, మండవ కృష్ణకుమారి పేర్కొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలి

### రైతు భరోసా 15 వెలు అందించాలి 12 వెలు ఇస్తా అనటం సరికాదు

### రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదు అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలి

### తిప్పరెడ్డిగూడెం గ్రామం లో నిరసన ప్రదర్శన అనంతరం మాట్లాడుతున్న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ ప్రసాద్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తిరుమలయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు తిప్పారెడ్డిగూడెం గ్రామంలో రైతాంగానికి 15 వేల రూపాయలు రైతు భరోసా పథకం వర్తింపచేయాలని 12 వేల రూపాయలు ఇస్తాఅని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పడాన్ని నిరసిస్తూ గ్రామంలో నిరసన ప్రదర్శన చేయటం జరిగింది. అనంతరం ప్రదర్శనుద్దేశించి మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన నిరసన సభలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయటంలో ఫెయిల్ అయిందని రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని తక్షణమే రెండు లక్షల ఉన్న రైతన్నకి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నటువంటి రైతాంగం ఎకరానికి 7500 ఇస్తామని చెప్పి సంవత్సరానికి రెండు పంటలకు 15 వేల రూపాయలు రైతు భరోసా ఇస్తాము అన్న కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మాట మార్చిందని ఇప్పుడు సాధ్యం కాదని 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించటం హాస్యస్పదంగా ఉంన్నదని రైతాంగం మొత్తం కూడా తీవ్ర నష్టాలలో ఉన్నారని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రైతాంగానికి పంటలకు ధాన్యం కి క్వింటాకి 500 బోనస్ ఇస్తామని ఎక్కడ బోనస్ ఇచ్చిన దాఖలాలు లేవని ఇది పాలకపక్షాల రైతు వ్యతిరేక వాగ్దానాలు అని సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షాన లేదు అని రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాలు తక్షణమే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు అచ్చా ఉప్పలయ్య, గొర్రెపాటి వీరస్వామి, ఆమ్మోజు బ్రహ్మచారి,పెరం వెంకటేశ్వర్లు,%ంఎ% షబ్బీర్,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు




## గీతా కార్మికుడున్ని పరామర్శించిన

### తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సోమారం గ్రామానికి చెందిన నాళ్ళం యాకాంబ్రం గౌడ్ వృత్తి ధర్మంలో తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు అయినాయని తెలిసి హాస్పిటల్లో పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ ఈ సందర్భంగా గట్టు నరేష్ గౌడ్ మాట్లాడుతూ పది రోజుల వ్యవధిలో పర్వతగిరి మండలంలో ముగ్గురు గీత కార్మికులు తాటి చెట్టు పై నుండి పడి ప్రమాదానికి గురి అయ్యారని ఒక సోమారం గ్రామానికి చెందిన వారే ఇద్దరు కావడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రభుత్వం కల్లు గీతా వృత్తి రక్షణకై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు రోజు రాష్ట్రంలో పదుల సంఖ్యలో గీతా వృత్తి ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకున్న పాపానికి పోలేదని ప్రభుత్వంపై గట్టు నరేష్ గౌడ్ ధ్వజమెత్తారు.. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రమాదానికి గురి అయిన గీతా కార్మికులకి మెరుగైన వైద్యం కోసం ప్రవేట్ హాస్పిటల్ లో ఉచిత వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టి బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు.. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే వందల సంఖ్యలో గీతా వృత్తి ప్రమాదాలు జరుగుతున్న ఏమి తెలియనట్టుగా చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జరిగిన ప్రమాదాలకు బాధ్యత వహించి రాజీనామా చేయాలి రాజీనామా చేయని యెడల తెలంగాణ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రమాదాలకు బాధ్యున్ని చేస్తూ సంబంధిత మంత్రిపై కోర్టుకెళ్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు నాగపురి వెంకటేష్ గౌడ్, రాజేష్ గౌడ్, రాజు గౌడ్,రమేష్ గౌడ్, తదితర గౌడ నాయకులు బాధితుడిని పరామర్శించి ధైర్యం చెప్పినారు.



## పర్వతగిరి మండల కేంద్రంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన

# మోసానికి నిరసనగా ధర్నా





**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

మాజీ మంత్రి, వర్ధన్నపేట బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పర్వతగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో.రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, ఎన్నికల ముందు రైతు భరోసా 15000 రూపాయలు ఇస్తా అని ఇప్పుడు 12000 రూపాయలు ఇస్తా అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిన సందర్భంగా, రైతాంగానికి సంగిభావంగా పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు.అనంతరం మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే మోసం, దగా, నయవంచన 15వేలు అని చెప్పి 12 వేలే ఇస్తామనడం ధోకా స్థానిక ఎన్నికలు గట్టెక్కేందుకే భరోసా ప్రకటన సీఎం రేవంత్‌రెడ్డి మోసాన్ని రైతులు క్షమించరు.రైతులకు తీరని ద్రోహం చేసినందుకు తెలంగాణ ప్రజాక్షేత్రంలో సీఎం రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి.నేటినుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎకరానికి 15 వేల పంట పెట్టుబడి సాయం ఇచ్చేదాక గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను అడ్డుకోని రైతుల పక్షం నిలపడాలని అన్నారు.ఆనాడు రైతుబంధు కింద రూ.10 వేలు ఇస్తే రేవంత్‌రెడ్డి బిచ్చం అన్నరు.. మరిప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నదేమిటి?తెలంగాణలో పెద్ద ఎత్తున రైతు సంక్షేమ పథకాలు అమలుచేసి కేసీఆర్ రైతుబంధుగా నిలిస్తే.. హామీలకు కోతపెడుతూ రేవంత్‌రెడ్డి రాబందుగా మారారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువైందని ధ్వజమెత్తారు. రైతుభరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించి, 12 వేలకు కుదించడమంటే రైతులను నిలువునా వంచించడమేని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటేందుకే రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసిందని విమర్శించారు. ఈ ద్రోహాన్ని రైతులు క్షమించబోరని హెచ్చరించారు. రైతుభరోసాపై మాట మార్చినందుకు కాంగ్రెస్ నాయకులు ప్రజాక్షేత్రంలో ముకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ రైతుల కోసం నిర్వహించిన ధర్నాలో పర్వతగిరి సొసైటీ చైర్మన్ యం. మనోజ్ కుమార్,పర్వతగిరి మాజీ సర్పంచ్ చింతపట్ల సోమేశ్వర్ రావు,మాజీ ఎంపీపీ లునవత్ కమల పంతులు,భూక్యా రాములు, ఏర్పుల శ్రీనివాస్ యాదవ్, మాడుగుల రాజు, మాధవరావు కర్మిల, చింతల శ్రీనివాస్ గౌడ్, బూర శ్యామ్ గౌడ్, మధు, జడల కృష్ణ, జాటోత్ బద్రు, వీరన్న, మాసాని వెంకట్ ,ఐలయ్య, బాల్లె వెంకటరాజు, బోట్ల భాస్కర్ , చిరుత విజయ్, పిట్టల రాజు, బోట్ల కిష్టయ్య, దబ్బెట నరేష్ ,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇదో రకం మోసం..

### యు పి ఐ ద్వారా డబ్బులు పంపించి..ఖాతా ఖాళీ చేస్తున్నారు.. బీ అలెర్ట్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ఇటీవల కాలంలో సైబర్ క్రైమ్స్ బాగా పెరిగిపోతున్నాయి. రోజుకో విధంగా సైబర్ ఫ్రాడ్?స్టర్లు ఆన్?లైన్ మోసాలకు పాల్పడుతున్నారు. ఇప్పటివరకు వ్యక్తి గత డేటాను దొంగిలించి ఆన్ లైన్ మోసాలకు పాల్పడటం.. పోలీసులు, బ్యాంకు అధికారుల పేరుతో ఫోన్లు చేయడం, మేసేజ్ లు పంపించి కస్టమర్లను బ్లాక్ మెయిల్ చేసి బ్యాంకు ఖాతాలు ఖాళీ చేసిన సైబర్ నేరగాళ్లు.. తాజాగా రూట్ మార్చారు. ఇప్పుడు ఎక్కువమంది ప్రజలు వినియోగిస్తున్న %ఖా×% ఆన్ లైన్ పేమెంట్స్ ఫ్లాట్ ఫాం ల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారు. జంప్డ్ డిపాజిట్ స్కామ్ పేరుతో కొత్త సైబర్ స్కామ్ కు తెరలేపారు. ఇప్పుడిది యూజర్ల ఆందోళన గురిచేస్తోంది.జంప్డ్ డిపాజిట్ స్కాం అంటే..యు పి ఐ ద్వారా బాధితుడి బ్యాంక్ ఖాతాకు కొద్ది మొత్తంలో డబ్బులు బదిలి చేయడంతో మొదలవుతుంది.. కొంతకాలం తర్వాత స్కామర్ చాలా పెద్ద మొత్తానికి పంపించాం.. అకౌంట్ చెక్ చేసుకోవాలని లింక్ పంపిస్తారు. ఊహించని ఈ డిపాజిట్ లింక్ బాధితుడి ఖాతాలో బ్యాలెన్స్ చెక్ చేసుకోమని చెబుతుంది.బాధితుడు వారి బ్యాంకింగ్ యాప్ ను తెరచి వివరాలను చెక్ చేయడానికి యూపీఐ పిన్ ఎంటర్ చేయగానే.. స్కామర్లకు నగదు బదిలీ యాక్సెస్ అవుతుంది.. దీంతో వెంటనే డబ్బును స్కామర్లు తమ ఖాతాలకు మళ్లించుకునే అవకాశం ఉంటుంది.డిసెంబర్ 2024లో ఇటువంటి జంప్డ్ డిపాజిట్ స్కామ్ ను తమిళనాడు పోలీసుల సైబర్ క్రైమ్ వింగ్ ఫ్లాగ్ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేసింది.మీ డబ్బును ఎలా



రక్షించుకోవాలి.యు పి ఐ వినియోగదారులు తమ డబ్బును 'జంప్డ్ డిపాజిట్' స్కామ్ నుండి ఇలా సేవ్ చేసుకోవచ్చు. మీ ఖాతాను బ్యాలెన్స్ చెక్ చేసుకునే ముందు సమయం తీసుకోవాలి.మీ ఖాతాకు క్రెడిట్ నోటిఫికేషన్ వచ్చినప్పుడు వెంటనే బ్యాలెన్స్ చెక్ చేయకుండా వేచి ఉండాలి. కనీసం 30 నిమిషాలు వేచి ఉండాలి. ఈ ఆలస్యం ఏదైనా మోసపూరిత నగదు బదిలీ రిక్వెస్ట్ ల గడువు ముగియడానికి అవకాశం ఉంది.దీని వలన స్కామర్లు మీ నిధులను యాక్సెస్ చేయడం అసాధ్యం.మీ పిన్ తప్పుగా ఎంటర్ చేయండి..ఇలాంటి క్రెడిట్ నోటిఫికేషన్లు వచ్చినప్పుడు వెంటనే బ్యాలెన్స్ చెక్చే యకుండా..ఉద్దేశపూర్వకంగా తప్పుడు పిన్ ఎంటర్ చేయాలి. దీని వల్ల ఏవైనా పెండింగ్ లో ఉన్న లావాదేవీలు రద్దు చేయబడతాయి.అన్ వాంటెడ్ విత్ డ్రాలు జరగకుండా మీ ఖాతా సురక్షితంగా ఉంటుంది.

# టీజీ క్యాబ్ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న

## మార్నెనీ రవీందర్ రావు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో సోమవారం రోజున నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ 80వ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు..ఈ సందర్భంగా వారు ఆర్థిక లావాదేవీలపై,టర్నోవర్స్,బ్యాంకుల పురోగతి పై, ఐటి రంగం, నెట్ వర్క్ పై, డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్, ఆర్బీఐ మరియు నాబార్డ్ సర్కులర్ల అమలుపై,రైతు రుణ మాఫీపై వారు సమీక్ష నిర్వహించారు..ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కొత్త కురుమసత్తయ్య,డైరక్టర్లు,చిట్టి దేవేందర్ రెడ్డి,కంభం శ్రీనివాస్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి, వేంకటేశ్వర రావు,రమేష్ రెడ్డి,ప్రొఫెషనల్ డైరక్టర్లు శ్రీనివాసులు, టేస్కాబ్ ఎండీ గోపి,నాబార్డ్ సిజిఎం ఉదయ్ భాస్కర్ ,టేస్కాబ్ సీజీఎం జ్యోతి మరియు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు






# నీల్వాయి పోలీస్ ఆధ్వర్యంలో 25 మంది కి కంటి ఆపరేషన్‌లు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాలతో వేమన పల్లి మండలం లోని ఆశ్రమ పాఠశల వద్ద మావోయిస్టు ప్రభావిత ప్రాంత ప్రజల కోసం నీల్వాయి ఆధ్వర్యంలో పోలీస్ మీకోసం లో భాగంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో కంటి డాక్టర్ గారు సుమారు 67 మంది కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించడం జరిగింది. వారిలో 25 మందిని చెన్నూర్ రూరల్ సిఐ సుధాకర్, నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల లోని శంకర్ నేత్రాలయ హాస్పిటల్ వారి సహకారం తో చెన్నూర్ లోని కిరణ్ హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ శిబిరానికి తరలించారు. కంటి సమస్యతో బాధపడుతున్న మిగితా వారికి మళ్ళీ తేది ప్రకటించి ఆపరేషన్ క్యాంపుకు తరలించి కంటి ఆపరేషన్ చేపిస్తామని పోలీస్ వారు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటు చట్టపరిధిలో సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణకోసం పని చేస్తాం అని ఎస్ఐ తెలిపారు.





# కొల్లూర్ లో అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ దర్శించుకున్న మైనంపల్లి హన్మంత్ రావు, 'కాట దంపతులు'

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

తెల్లాపూర్ మున్సిపాలిటీ కొల్లూర్ గ్రామంలో కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, నామస్మరణతో కొల్లూర్ గ్రామం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్ రావు, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు మరియు వారి సతీమణి సంగారెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్



# ఫుడ్ కార్పరోషన్ చైర్మన్ ఎం.ఏ. ఫహీం జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## సజ్జాద్ ఖాన్ సంగారెడ్డి.

**హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

తెలంగాణ ఫుడ్ కార్పరోషన్ చైర్మన్ పేదల పెన్నిధి ఎం.ఏ. ఫహీం గారి పుట్టినరోజు శుభ సందర్భంగా ఇవే మా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మరియు అల్లా వారి అనుగ్రహముతో, ఆశీస్సులతో మీరు నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో మరియు సుఖ సంతోషాలు మీకు ప్రసాధించాలని మీరు చేపట్టే ప్రతి పనిలో దిగ్విజయం సిద్ధించాలని ఆ దేవునికి కోరుకుంటూ ఇట్లు సజ్జాద్ ఖాన్ సంగారెడ్డి.



# కాంగ్రెస్ యువనాయకుల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

## డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 06**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ న్యాయవాది డొవూర్ గ్రామానికి చెందిన సంగన్న మరియు బంజారా సేవాలాల్ సంఘం అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ చౌహాన్ గారి జన్మదిన వేడుకల సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే గారి నివాసంలో కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తహేర్,రాజేష్ చౌహాన్ కౌన్సిలర్,పండరి రెడ్డి, పండరీనాథ్ పాటిల్,మాజీ ఎంపీటీసీ,నర్సింలు,దీపక్ రెడ్డి యువ నాయకులు,ఆకాశ్ పాటిల్ మానూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,బండారి సాయిలు శ్రీనివాస్ నాయక్,వెంకట్ నాయక్,తదితరులు పాల్గొన్నారు





## మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ.

### మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్,

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

మెదక్ మాజీ శాసనసభ్యులురాలు, ప్రస్తుత జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డిని సోమవారం నాడు శివ్వంపేట మండలానికి చెందిన ముఖ్య నేతలు హైదరాబాద్ నగరంలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.సోమవారం నాడు పద్మాదేవేందర్రెడ్డి జన్మదినం కావడంతో శివ్వంపేట మండల మాజీ ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ,మండల పార్టీ అధ్యక్షులు వై.రమణ గౌడ్,ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి ,తదితరులు పద్మాదేవేందర్ ని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఎంపీపీ మాజీ అధ్యక్షులు హరికృష్ణ.మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్,ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి,ముఖ్య నేతలు కావడంతో ఆమె కాసేపు వారితో మాట్లాడారు,శివ్వంపేట మండలంలో పార్టీ పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు.అందరూ కలిసి బిఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కోసం శ్రమించారని వారికి దిశా నిర్దేశం చేయడం జరిగింది.తాను త్వరలో శివ్వంపేట మండలానికి వస్తానని పార్టీ వ్యవహారాలపై ముఖ్య నేతలతో సమీక్షిస్తానని పద్మాదేవేందర్ రెడ్డి, వారితో అన్నారు.



## కరాటేలో సత్తా చాటిన రత్నాపూర్ విద్యార్థులు.....

### గోల్డ్ మెడల్ ప్రదానం చేసిన షోటో కాన్ స్పోర్ట్స్ అకాడమీ.

**మెదక్ జిల్లా తెలుగుశివ్వంపేట ప్రతినిధి**

శివ్వంపేట మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు కరాటేలో సత్తా చాటి శభాష్ అనిపించుకున్నారు.రత్నాపూర్ గ్రామానికి చెందిన ఊట్ల అరుణ్ కు కరాటేలో గ్రాండ్ ఛాంపియన్ షిఫ్ గోల్డ్ మెడల్ రావడం జరిగినది.షోటో కాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నర్సాపూర్ సాయికృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్స్,కుంగుపూ ఆండ్ కరాటే ఛాంపియన్ షిఫ్ కార్యక్రమంలో ఆదివారం ఆరుగురు విద్యార్థులకు బంగారు పథకాలను అందుకోవడం జరిగినది.గ్రామానికి చెందిన అరుణ్,దుర్గ,బాలేష్,విష్ణువర్ధన్,వెంకటే,కార్తీక్,బంగారు పథకాలను సాధించడం జరిగినది.ఉట్ల అరుణ్ గ్రాండ్ ఛాంపియన్ షిఫ్,ఆరుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్ అందుకోవడం పట్ల కరాటే గ్రాండ్ మాస్టర్ నర్సింగరావు,మాస్టర్ సుధాకర్ ఆనందం వ్యక్తం చేశారు.తమ పిల్లలు బంగారు పథకాలు సాధించడంతో విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.



## గేమ్ చేంజర్ ఈవెంట్ కు వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదం

### ఇద్దరు యువకులు మృతి

**కాకినాడ జిల్లా జనవరి 05 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

'గేమ్ చేంజర్' సినిమా వేడుకకు వెళ్లివస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. పోలీసుల కథనం ప్రకారం.. కాకినాడ జిల్లా గైగోలు పాడుకు చెందిన అరవ మణికంఠ (23), తోకాడ చరణ్ (22) రాజమహేంద్ర వరంలోని వేమగిరిలో జరిగిన రామ్ చరణ్ సినిమా 'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం బైక్‌పై వచ్చారు. అయితే, అక్కడ జనం ఎక్కువగా ఉండటం తో తిరిగి కాకినాడ బయలు దేరారు. ఈ క్రమంలో రాత్రి 9.30 గంటల సమయంలో వడిశలేరులో ఎదురుగా వచ్చిన వ్యాన్ వారి బైకును బలంగా ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ వెంటనే 108 వాహనంలో పెద్దాపురం ఆసుపత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే వారు మృతి చెందినట్టు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు....





## ఎస్సీ వర్గీకరణ చట్టం అమలును నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

### వంగూరి ఆనందరావు

### మాదిగ ఎం ఎస్ పి జాతీయ కమిటీ నాయకులు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ మహానగరంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించబోయే లక్ష డబ్బులు వేల గొంతుల ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ నినాదాలతోర్యాలీ ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ ఖమ్మం రూరల్ మండల పరిధిలోని తల్లంపాడు గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ మహాసభను నిర్వహించడం జరిగినది ఈ గ్రామ మహాసభలో ఎంఎస్పి జాతీయ కమిటీ నాయకులు ఖమ్మం రూరల్ మండలం ఇంచార్జ్ వంగూరి ఆనందరావు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో వర్గీకరణ అమలు కోరుకునే రాష్ట్రాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వర్గీకరణ జీవోను అమలు చేయటానికి ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఒకపక్క క్యాబినెట్ తీర్మానాలు చేస్తూ మరోపక్క ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు క్యాబినెట్ తీర్మానాల ప్రసక్తే లేకుండా సుప్రీంకోర్టు తీర్పుని శిరసా వహిస్తూ వర్గీకరణ జీ ఓని అమలు చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ జీవో అమలుపట్ల పూర్తి నిర్లక్ష్యం వహిస్తూ ఒకపక్క ఉద్యోగ నియామకాలను పూర్తిచేస్తూ రాష్ట్రంలో మాదిగ మాదిగ ఒప్పుకులాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తూ ముందుకు వెళ్ళటం సరి అయినది కాదని దీనికి తగిన మూల్యం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి చెల్లించక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించినారు ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో మాదిగ మాదిగ ఒప్పుకొలాల ప్రజలు నిర్వహించబోయే లక్ష డబ్బులు వేల గొంతుల కవులు కళాకారుల ఆక్రందన ర్యాలీని జయప్రదం చేయుట కొరకు రాష్ట్రంలోనే మాదిగ కవులు కళాకారులు మేధావులే కాక సబ్బండ వర్గాల ప్రజల తరపున సబ్బండ వర్గాల కవులు కళాకారులు మేధావులు ఈ లక్ష డబ్బులు వెయ్యి గొంతుకుల ప్రదర్శనకు స్వచ్ఛందంగా సంఘీభావం తెలుపుతూ



ఈ ప్రదర్శన ర్యాలీలో పాల్గొనటం జరుగుతుందని ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి వర్గీకరణ జీవో అమలుకు ముందుకు రావాలని లేని పక్షంలో తగిన బుద్ధి చెప్పటం ఖాయమని ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ గ్రామ మహాసభలో మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు సిరిపురపు బందయ్య మాదిగ విడియాల చింటూ మాదిగ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు జిల్లపల్లి లెనిన్ కుమార్ మాదిగ అధికార ప్రతినిధి బొడ్డు అనిల్ మాదిగ ప్రధాన కార్యదర్శులు వై రఘు మాదిగ పి రాములు మాదిగ ఉపాధ్యక్షులు కొమ్ము వినయ్ కుమార్ మాదిగ జిల్లపల్లి గణేష్ మాదిగ గౌరవ సలహాదారులు జిల్లపల్లి రాములు జిల్లపల్లి ఎర్ర వెంకటేశ్వర్లు కొమ్ము నరసయ్య మాదిగ కుక్కల అశోక్ మాదిగ బూరుగడ్డ మోహన్ రావు మాదిగ కొమ్ము లక్ష్మయ్య మాదిగ బొడ్డు చంద్రమోహన్ మాదిగ చింతేటి నాగేంద్ర మాదిగ బొడ్డు రాంబాబు మాదిగ బొడ్డు కృష్ణ మాదిగ జిల్లపల్లి వెంకటేశ్వర్లు మాదిగ కొమ్ము వీరబాబు మాదిగ మాదాసు వీరయ్య మాదిగ జిల్లపల్లి వెంకటేశ్వర్లు మాదిగ కొమ్ము వీరయ్య మాదిగ మరియు గ్రామ ప్రజలు మహిళలు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో ఈ గ్రామ సభలో పాల్గొన్నారు

## సమగ్ర రుణ మాఫీ,రైతు భరోసా ఇచ్చేవరకు పోరాటం చేస్తాం

### మద్దతు తెలిపిన బి.ఆర్.ఎస్ నాయకులు

### రైతు భరోసా ఇవ్వాలని మహిళా కూలీల నిరసన

### వరంగల్ డిక్లరేషన్ హామీలు భోగిమంటల్లోకాల్చిన రైతులు

**వనపర్తి ప్రతినిధి జనవరి 6**

**తెలుగు వెలుగు న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఎకరానికి 15000 చెల్లించాలి అని బి.ఆర్.ఎస్ డిమాండ్ చేసింది సోమవారం మండలములోని పెద్దగూడెం గ్రామములో నాట్లు వేస్తున్న మహిళా కూలీలు రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోస పోయామని మహిళకు 2500ఇస్తామంటే గంప గుట్టగా ఓట్లు వేసామని కె.సి.ఆర్ హయాములో వచ్చే రైతు భరోసా బొందపెట్టి మానోట్లో మట్టి కొట్టారని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పెద్దగుడెం చౌరస్తాలో బి.ఆర్.ఎస్ నాయకులతో కలసి రైతులు వరంగల్ డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ ఆ హామీల పత్రాలను భోగిమంటల్లో వేసి కాల్చి తమ నిరసన వ్యక్తం చేశారు.అనంతరం నాయకులు గట్టు యాదవ్,వాకిటి.శ్రీధర్,పి.రమేష్ గౌడ్ మాట్లాడుతూ అధికారం కోసం ఆరు గ్యారంటీలు,420హామీలు ఇచ్చి నేటి ప్రభుత్వం ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంది.ముఖ్యంగా రైతులకు సమగ్ర రుణ మాఫీ చేస్తామని చెప్పి రుణ మాఫీకి 40వేలకోట్లు అవసరమని ప్రకటించిన క్యాబినెట్ నందు 27వేల కోట్లకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం కేవలం 17వేల కోట్లు ఇచ్చి అరకొర రుణ మాఫీ చేసి చేతులు దులుపుకున్నారు.అంతే కాకుండా అధికారం వచ్చిన 100రోజులలో రైతు భరోసా ప్రతి ఏకారానికి 15000ఇస్తామని ఇప్పుడు నాన కొర్రీలు,ఆంక్షలు పెట్టి ఎకరానికి 12000వేలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని బి.ఆర్.ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. గతములో కె.సి.ఆర్ గత ప్రభుత్వములో కేటాయించిన 7600 కోట్లు మాత్రమే ఇచ్చిన ఈ ప్రభుత్వం ఒక్క పైసా కూడా రైతు భరోసా ఇవ్వకుండా వానాకాలం రైతు భరోసా ఎగ్గొట్టింది. ఇప్పుడేమో వ్యవసాయ యోగ్యమైన భూములకు 12000వేలు ఇస్తామని అదికుడా జనవరి 26తర్వాత ఇస్తామని చెబుతూ స్పష్టత లేకుండా ప్రకటనలు చేయడం వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారు.అదేవిధంగా కౌలు,రైతు కూలీలకు ఇస్తామన్న 12000వేల గురించి ఊసే లేదు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గతంలో ఎగ్గొట్టిన 7500 పెంచిన 2500తో కలిపి ఎకరానికి 17500రూపాయలు చెల్లించాలని బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.





రైతులకు ఈ ప్రభుత్వం బకాయిపడ్డ 26వేల కోట్ల రైతు భరోసా, కౌలు రైతులకు,రైతు కూలీలకు 12000వేలు చెల్లించేవరకు రైతులతో కలసి పోరాడుతా మని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము.

ఈ కార్యక్రమంలో పి.కురుమూర్తి యాదవ్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, నందీమల్ల అశోక్, గంధం.పరంజ్యోతి,రఘువర్ధాన్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,మాధవ్ రెడ్డి, డెవర్ల. నరసింహ, సుదర్శన్ రెడ్డి నరేష్, చిట్యాల రాము,బండారు కృష్ణ, నాగన్న యాదవ్ ఉంగ్లమ్. తిరుమల్, స్టార్.రహీమ్,ప్రేమ్ నాథ్ రెడ్డి, బొబ్బిలి.ప్రేమ్ కుమార్, జోహేబ్ హుస్సేన్, ఆరీఫ్,శ్రీను, ఇమ్రాన్,ధర్మా నాయక్, బాలకృష్ణ,నారాయణ నాయక్, టీక్యా నాయక్,మాజీ సర్పంచ్. కొండన్న,అశోక్ కుమార్, తెలుగు వెంకటయ్య,చోటు, సుధాకర్ చారి,బాబు నాయక్, నందిమల్ల.సుబ్బు,రామస్వామి,శివ లక్ష్మణ్ గౌడ్,ముని, అఖిలందర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు దళితులకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

### దళిత వాడల సమస్యలను పరిష్కరించాలి

### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నంది పాటి మనోహర్

**ఖమ్మం, జనవరి 06:-తెలుగు వెలుగు ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో కెవిపిఎస్ పాలేరు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం పాపిట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పాల్గొని మాట్లాడుతూ గత ఎన్నికల ముందు దళితులకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, దళిత వాడల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులకు అరకొరగా ఉన్న స్మశానవాటికలు కూడా ఆక్రమణకు గురయ్యాయని, జీవో నెంబర్ 1235 ప్రకారం దళిత వాడకు రెండు ఎకరాల భూమి స్మశాన స్థలం కేటాయించాలని జీవో ఉన్నప్పటికీ అమలు కాక ఉన్నచోట ఆక్రమణకు గురవుతున్నాయి వాటిని కాపాడి దళితులకు కేటాయించాలని వారు తెలిపారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వం లో నిర్మించిన కమ్యూనిటీ హాల్స్ అసంపూర్తిగా ఉన్నాయని తక్షణమే అవి నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల జనరల్ బాడీ సమావేశాలు జరిపి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో కెవిపిఎస్ పాలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు బండి రమేష్, కెవిపిఎస్ డివిజన్ ఇంచార్జ్ పాపిట్ల సత్యనారాయణ, డివిజన్ నాయకులు కొమ్ము శ్రీను, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీర్, కెవిపిఎస్ మండల నాయకులు పొట్ట పెంజర స్టాలిన్, భాస్కరరావు, రామనాదం, కొమ్ము రాంబాబు, సైదులు, రాము, వెంకట్రావు, అశోక్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.సామాజిక అభినందనలతో..నందిపాటి మనోహర్, %ఖఫూా% జిల్లా ప్రధాన కార్యదర్శి, ఖమ్మం.




## ఇల్లందు ప్రభుత్వ మెయిన్ రోడ్ హై స్కూల్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అవగాహన సదస్సు

### సతీష్ ఖండల్వాల్ నేతృత్వంలో పాఠశాల విద్యార్థులకు దిశానిర్దేశం

**భద్రాద్రి కొత్తగూడెం తెలుగు వెలుగు బ్యూరో**

ఇల్లందులో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సతీష్ ఖండల్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు ఈ సదస్సులో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**సదస్సు ఉద్దేశం:**

సమాజ సేవ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, మరియు వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు.

**సతీష్ ఖండల్వాల్ ప్రసంగం:**

సతీష్ ఖండల్వాల్ మాట్లాడుతూ, "భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు యువతను సజ్జనులతో పాటు సృజనాత్మక నాయకులుగా తీర్చిదిద్దేందుకు కీలకమైనవి. ప్రతి ఒక్కరు సమాజ సేవలో భాగస్వాములవుతూ, బాధ్యతగల పౌరులుగా ఎదగాలి" అని చెప్పారు.

**ప్రదర్శనలు మరియు చర్చలు:**

ఈ కార్యక్రమంలో వివిధ చర్చలు, ప్రదర్శనలు, గైడ్స్ మరియు స్కౌట్స్ యొక్క ప్రాథమిక అంశాలపై వివరణలు ఇచ్చారు. విద్యార్థుల ఉత్సాహం మరియు చురుకుదనానికి సంబంధించిన ప్రశంసలు వెల్లువెత్తాయి.

**స్థానికుల ప్రశంసలు:**

సదస్సు విజయవంతంగా ముగియగా, సతీష్ ఖండల్వాల్ నాయకత్వానికి, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అవగాహన కార్యక్రమానికి స్థానికులు ప్రశంసలు కురిపించారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులకు కొత్త దారులను చూపిస్తాయని పేర్కొన్నారు.

సమాజ వికాసానికి స్కౌటింగ్ విలువలు కీలకం.

**ఇట్టి కార్యక్రమంలో**

స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు స్వామి ,ఆశ మేడం తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు

# పటిష్ట చర్యలు తీసుకోవాలి

ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి






శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్డు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సంగారెడ్డి జిల్లా నుండి రెవెన్యూ శాఖ , పోలీస్ శాఖ ,రవాణా శాఖ , రోడ్డు మరియు భవనాలశాఖ , పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడారు . జిల్లాలోప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) వద్ద ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు .జిల్లాలో ట్రాఫిక్ సమస్యలను తొలగించడానికి సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద పోలీస్ శాఖకు మోటార్ బైకులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కార్యక్రమాలు కల్పించడం, పాఠశాలలు, కళాశాలల వద్ద ట్రాఫిక్ రూల్స్ తెలిపే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లాలో ప్రతి మూడు మాసాలకు ఒకసారి సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని అవుతుందని తెలిపారు . ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ,కళాశాల విద్యార్థులతో రోడ్డు భద్రతా ప్రమాణాలపై ర్యాలీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చిన్నారులలో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి పాఠశాలల యాజమాన్యాలతో చర్చించడం జరిగిందని తెలిపారు .జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.అనంతరం సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలమేరకు జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రోడ్డు భద్రతా మాసోత్సవ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ విస్తృతంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా విస్తృతంగా జిల్లాలోప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు, రంగోలి, వ్యాస రచన పోటీలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో బ్లాక్ స్పాట్ లను గుర్తించి ఆయా ప్రాంతాల్లోని ప్రమాదాలనివారణచర్యలు చేపట్టాలని తెలిపారు . క్షతగాత్రులకు హాస్పిటల్ లో వైద్య సౌకర్యాలు అందే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులచే ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం ఆదేశించిన విధంగా ఆర్&బి, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు . రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా చూడాలని అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు . రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు తెలిపిన విధంగా ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోఅదనపు కలెక్టర్ మాధురి ( రెవెన్యూ ), అదనపు ఎస్పీ సంజీవరావు ,జిల్లా రవాణా శాఖాధికారిణి ఏ.అరుణ , ఈ ఈ ఆర్ &బి రవీందర్,ఈ ఈ పి ఆర్ జగదీశ్, సంబంధిత శాఖల అధికారులు,తదితర పాల్గొన్నారు.

## నూతన ఫార్మేషన్ రోడ్డు ను శంకుస్థాపన చేసిన

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 06

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని కాంజీపూర్ రోడ్డు వయ వెంకటేశ్వర దేవాలయం దగ్గర నుండి నారాయణఖేడ్ ఆర్టీసీ బస్సు డిపో డీఎస్పీ కార్యాలయం నిజాంపేట్ రొడ్డును కలిపే బైపాస్ రోడ్డు ను శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వలన నారాయణఖేడ్ పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది మరియు ఈ రోడ్డు నిర్మాణం వలన నారాయణఖేడ్ పట్టణంలో చాలావరకు ట్రాఫిక్ సమస్య లేకుండా మరియు ప్రయాణికులకు కూడా ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఉంటాయి అని ప్రజలకు కూడా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం సులభతంతం అయితుందని ఎమ్మెల్యే అన్నారు అలాగే నారాయణఖేడ్ పట్టణంలో గత కొద్ది రోజుల క్రితమే టియుఇ ఫ్ డీసీ ద్వారా 20 కోట్ల నిధులతో డ్రైనేజీ కాలువలు మరియు సిసి రోడ్ల నిర్మాణ కోసం శంకుస్థాపన చేసి పనులను కూడా ప్రారంభించడం జరిగిందని వారు అన్నారు మరియు ఈ రోడ్డు కొరకు భూమిని ఇచ్చినందుకు రైతులకు మరియు ఈ ప్రాంత ప్రజలకు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియ జేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి జరిగేలా కృషి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అన్నారు అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి రోడ్డు కోసం భూమిని ఇచ్చిన రైతులను ఎమ్మెల్యే సంజీవరెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, హనుమాండ్లు రాజేష్ చౌహాన్,రామకృష్ణ, వివేకానంద,సద్దాం,సయ్యద్ నర్సింలు మరియు తాహెర్ మండలాధ్యక్షులు, రమేష్ చౌహాన్,పండరి రెడ్డి,ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీలు,బొడ్డు అంజయ్య,జీవన్,మేకల శ్రీనివాస్,అవుసలి విఠల్,మొగులయ్య, మహేష్, బన్నయ్య, శెట్టి శంకర్,దారం శేకర్, వీర్ శెట్టి, మరియు ఖేడ్ మున్సిపల్ పట్టణ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు







## ఐక్యంగా కుల వృత్తి వ్యాపారం చేసుకోవాలి.

### మేదర మహేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

కుల వృత్తి దారుల కు ప్రభుత్వం పథకాలు పెట్టాలి. ఐక్యంగా కుల వృత్తి వ్యాపారం చేసుకోవాలి. మేదర మహేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర. సంగారెడ్డి పట్టణం మేదర బాంబు మరియు కట్టె ల దుకాణ దారుల సమావేశం లో అతిథిగా పాల్గొన్న మేదరి మహేంద్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము కుల వృత్తి దారులకు ఆర్థిక సహాయం కొరకు సబ్సిడీ పథకాలని పెట్టి ఆదుకోవాలని. నేటి పోటీ ప్రపంచంలో వెనుక బడిన కుల వృత్తి దారుల కు పెట్టు బడి సహాయం రుణ సహాయం అందాకా వ్యాపారం నడవలేని పరిస్థితి ఉందని అనేకమంది కుల వృత్తి దారులు కూలి చేసే పరిస్థితి నెల కొందని. అన్నారు. అదే విధంగా సంగారెడ్డి పట్టణం లోని బాంబు కట్టెల వ్యాపారం చేసే వాళ్ళు ఐక్యంగా ఉండి వృత్తి చేసుకొని కోవాలని సంఘము నిర్వధనికి కట్టు బడి వ్యాపారం చేసుకొని కోవాలని అన్నారు ఇట్టి కార్యక్రమం లో మేదర వెదురు బాంబు దుకాణ దారుల సంఘం నాయకులు సైదులు, నారాయణ, రాజు, వెంకట్, విజయ, సరిత తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లా కేంద్రంలో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథమహోత్సవం...

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి రథమహోత్సవంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొన్నారు ... సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి శ్రీ వైకుంఠపురం ఆలయం వరకు రథోత్సవం కొనసాగుతుంది.. మహిళల కోలాటం, నృత్యాలు, వివిధ దేవత రూపంలో వేషధారణ ప్రత్యేక ఆకాశనీయంగా నిలిచాయి...రథ మహోత్సవంలో పాల్గొన్న చింతా సాయినాథ్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు .. ప్రధాన అర్చకులు వరదాచార్యులు గారు.. ఆశీర్వచనాలు అందజేసి ప్రసాదాన్ని అందజేశారు...







## తపస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...

తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తపస్ ఉపాధ్యాయుల సంఘం 2025 సంవత్సర నూతన క్యాలెండర్.. డైరీ నీ సోమవారం సాయంత్రం మండల విద్యాధికారి వెంకటేశం చేతులమీదుగా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ జాతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా పంచ పరివర్తను క్యాలెండర్లో ప్రచురించడం జరిగిందని వివరించారు.. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ విట్టల్ విజయ్ కుమార్.. తపస్ మండల ప్రధాన కార్యదర్శి కాన్షీరామ్ జాదవ్.. ఉపాధ్యాయులు సుధీర్ రాధిక భారతి ప్రవీణ్ కుమార్ అనిత అశ్వినీ మారుతి సిద్ధిరాములు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు..




## రైతుల హక్కుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుగులోత్ తేజ తేల్చి చెబుతున్న హెచ్చరిక

### ఆల్ ఇండియా డిమాండ్ డే: రైతుల సమస్యల పరిష్కారం కోసం గట్టిపోరాటానికి పిలుపు

ఖమ్మం కారేపల్లి తెలుగు వెలుగు



జనవరి 9, 2025, ఆల్ ఇండియా డిమాండ్ డే సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం సబ్ డివిజన్ అధ్యక్షుడు గుగులోత్ తేజ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు చేశారు. రైతుల హక్కులను నిర్లక్ష్యం చేస్తూ వ్యవహరిస్తున్న ప్రభుత్వాలను ఉద్దేశించి, తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**రైతుల ప్రధాన డిమాండ్లు:**

1. ఎంఎస్ ఎస్ చట్టబద్ధత: రైతుల పంటలకు కనీస మద్దతు ధర (%మీరా%)ను చట్టబద్ధత కల్పించి, దోపిడీకి చెక్ పెట్టాలి. 2. ఎన్ఆర్ఈజీఎస్ కూలి పెంపు: ఉపాధి హామీ పథకం కింద రోజుకు రూ.600 చెల్లించి, కార్మికుల మానవ హక్కులను కాపాడాలి. 3. రుణమాఫీ: చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతులకు ఎటువంటి షరతులూ లేకుండా రుణమాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. 4. సామాజిక ఆర్థిక న్యాయం: రాజ్యాంగం ప్రకారం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు.

5. అటవీ హక్కులు: 2006 అటవీ హక్కు చట్టాన్ని సమగ్రంగా అమలు చేసి, పోడు సాగుదారులకు భూ పత్రాలు అందించాలి. 6. భూమిలేని రైతులకు భూమి: నిరుపేద రైతులకు భూమి కేటాయించి, అన్నార్తులకు ఆహారం, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి.

**గుగులోత్ తేజ వ్యాఖ్యలు:**

"రైతుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం ఘోరమైన విషయం. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా, హక్కులను నిర్లక్ష్యం చేయడం తగదు. రైతులను చిన్న చూపు చూస్తే, తీవ్ర ప్రతిస్పందన ఎదుర్కోవాల్సి వస్తుంది" అని గుగులోత్ తేజ స్పష్టం చేశారు.

**తీవ్ర ఆందోళనల హెచ్చరిక:**

ఈ డిమాండ్లు నెరవేర్చకపోతే రైతు సంఘాలు దేశవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమవుతాయని హెచ్చరించారు. "రైతులపై ప్రభుత్వాల నిర్లక్ష్యం వారికి కొత్త పాఠం నేర్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి" అని తేజ అన్నారు.

**రైతుల శ్రేయస్సే దేశాభివృద్ధి పునాది:**

రైతుల హక్కులను కాపాడటంలో ప్రభుత్వాల వైఫల్యాన్ని ప్రజలు సహించరని గుగులోత్ తేజ స్పష్టం చేస్తూ, న్యాయబద్ధమైన పోరాటానికి తాము సిద్ధమని తెలిపారు. "రైతుల న్యాయ పోరాటం ద్వారా దేశాన్ని మెరుగైన దిశగా మార్చాల్సిన అవసరం ఉంది" అని ఆయన అన్నారు. ప్రభుత్వాల వైఫల్యంపై గట్టి ప్రతిస్పందనకు రైతులు సిద్ధంగా ఉన్నారు

## ప్రజావాణికి 85 దరఖాస్తులు

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 06:-తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రజల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా అధికారులు విధులు నిర్వహించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి 85 మంది సమస్యల పరిష్కారం కోసం అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో న్యాయం పొందేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా మారిందని పేర్కొన్నారు. అర్జీలు అన్నింటినీ తక్షణమే పరిష్కరించి సంబంధిత అధికారులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ప్రధాన సమస్యలపై అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ డిఆర్ఓ పద్మజ రాణి ఆర్డీఓ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# కొండాపూర్ మండలం అలియాబాద్ గ్రామంలో నూతన మహనయిము ప్రార్ధన మందిర ప్రారంభోత్సవం

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

పాస్టర్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు... చర్చి కమిటీ సభ్యులు చింత సాయినాథ్ గారిని శాలువాతో సన్మానించారు... ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని చింత సాయినాథ్ తెలిపారు... కార్యక్రమంలో కొండాపూర్ మండల %దీ=ా% పార్టీ అధ్యక్షులు విఠల్, పాస్టర్ జేబరాజ్, ప్రభుదాస్ ,గోవదన్ రెడ్డి, పెంటయ్య, రవి చర్చి కమిటీ సభ్యులు పాల్గొన్నారు..




# అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న కౌన్సిలర్ చంద్రారెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి భవాని రమేష్ పటాన్చెరు 2025 జనవరి 6**

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి , లక్ష్మా రెడ్డి , కౌన్సిలర్ నర్సింహారాజు , పాండు , యువజన నాయకులు ఇమ్రాన్ , కొల్లూరు గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పడిపూజ నిర్వాహకులు రాజు గౌడ్ స్వామి నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కొంతాన్ పల్లి జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ పిల్లలకు విజ్ఞాన విహారయాత్రకు విరాళం

## పిఎసిఎస్ ఛైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండల కొంతాన్ పల్లి గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ పిల్లలు విజ్ఞాన విహారయాత్రకు వెళ్లడం జరుగుతుంది. పిల్లలు అడిగిన వెంటనే కాదనకుండా తన సొంత నిధులతో 15 వేల రూపాయలు పిల్లలకు విరాళం అందజేసిన శివంపేట మండలం పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం,టి.రవీందర్ రెడ్డి, దుర్గారెడ్డి, లక్ష్మణ్ చారి, చాకలి శ్రీనివాస్, వడ్ల శ్రీనివాస్, బొల్లారం శ్రీకాంత్, బొల్లారం భాను ప్రకాష్, సారా మోహన్లాల్, స్వామి, సీవీర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# సీఎం సహాయనిధి చెక్కును అందజేత

## ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

నర్సాపూర్ నియోజకవర్గం పెద్ద గొట్టిముక్కల గ్రామానికి చెందిన నాగమానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ?19500/బి పంతొమ్మిది వేల ఐదు వందల రూపాయల చెక్కును నర్సాపూర్ పట్టణంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో శివంపేట బీఆర్ఏస్ నాయకులు, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,చంద్రకళ శ్రీశైలం గౌడ్,ముద్దగళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు



# సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలి

**కాంట్రాక్ట్ ఉద్యోగుల అన్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలిలి రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడాలి**

**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడాలని డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు.కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా బృందం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యా శాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు సంఘీభావ మద్దతు తెలిపినారు.ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు గత 31 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 వెల మంది సమ్మె చేస్తున్న ప్రభుత్వం మాత్రం పట్టినట్టుగా వివరిస్తుందని అన్నారు కాంట్రాక్టు ఉద్యోగులపట్ల నిర్లక్ష్య వైఖరి విడాలని వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఉద్యోగులు అడుగుతున్న డిమాండ్లు వంతమ్మ కోరికలు కావని గత 20 ఏళ్ల నుండి పనిచేస్తున్నారు. కాబట్టి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు పర్మినెంట్ చేసేవరకు పే స్కేల్ ఇవ్వాలని ప్రమాద బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా 10 లక్షలు పదవి విరమణ 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్లు న్యాయమైనవే అన్నారు ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడితేనే డిమాండ్లు నెరవేర్తాయని అందుకు సిద్ధపడి పోరాటం చేయాలని అన్నారు ఉద్యోగుల పోరాటానికి కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు శివకుమార్ జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్, రాజు జిల్లా కమిటీ సభ్యులు నరేష్





సుధాకర్ శ్రీకాంత్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం సిఐటియు జిల్లా నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఆకేరు ఆక్రోశం ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు

**తాటిచెట్టంత లోతులో గుంతలు**

**కాలిబాటను కూడా తవ్వేసిన వైనం అడుగంటిపోయిన భూగర్భ జలాలు**

**11 కేవీ కరెంట్ లైన్ కు పొంచి ఉన్న ముప్పు**

**కోట్లు సొమ్ము చేసుకున్న అక్రమార్కులు**

**తూతూమంత్రపు తనిఖీలతో సరిపెడుతున్న అధికారులు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

కనుచూపుమేరంతా పరుచుకున్న ఇసుక రెండు తాటిచెట్ల ఎత్తులో ఇసుక మేట లు. సాయంకాలం ఆటవిడుపుగా ఆలంకీలంకా లాంటి ఆటలతో ఎగిరే అలసి పోయే పిల్లలు.. కబడ్డీ లాంటి పోటీలతో సరదాగా గడిపే యువకులు.. కాస్త తవ్వితే చాలు ఉబికి వచ్చే నీటి ఊటలు.. చుట్టుపక్కల ప్రాంతా ల్లోని బావుల్లో జలధారలు.. ఎండా కాలంలో నీటి ఎద్దడిని తగ్గించి దాహార్తి తీర్చేలా భూగర్భ జలాలు.. దసరా పండుగొస్తే పాలపిట్టను చూసి జమ్మిచెట్టు వద్ద పూజలు చేయ డానికి నామీదుగానే వెళ్లేవాళ్లు.. ఊళ్లో ఎవ్వరైనా చనిపోతే నాపైనే కాల్చేసి నేను ఇచ్చిన నీళ్లల్లోనే స్నానాలు చేసి ఇంటికి వెళ్లే.. అప్పుడు ఎంత ముద్దుగా ఉండే దాన్నో నన్ను ఎంత పద్ధతిగాచూసుకునేవాళ్ల అవసరమైనప్పుడు మాత్రమే.. అవసరమైనంత మేరకే నా నుంచి లాభం పొందే వాళ్లు.ఇదంతా ఒకనాటి వైభవం.మరి.ఇప్పుడు ఆనాటి ప్రాభవం గతించి పోయింది ఒళ్లంతా గుంతలమయమై కళావిహీనంగా మారిపోయానుఅక్రమార్కులు నన్ను చెర బట్టారు ఇసుక మేటలను ఇష్టారాజ్యంగా తవ్వేసి రాళ్ల దిబ్బగా మార్చేశారు. ముళ్ల పొదలు, తుమ్మ చెట్లతో నిండిపోయి నా రూపం నాది కాకుండా పోయింది. ఒకటా రెండా డజన్ల సంఖ్యలో వాహనాలు తెచ్చి నన్ను తోడేసి కోట్లాది రూపాయ లు సొమ్ము చేసుకుంటున్నారు. పట్టించుకునేవాళ్లేరీ..? అందరు అధికారులకు, నాయకులకు తెలిసినా నా బాధను ఆలకించేవాళ్లేరీ..? ఒకప్పుడు ఇసుక, నీటి చెమ్మలతో నిండు గర్భిణిలా కళకళలాడిన నేను ఇప్పుడు మోడివారిన చెట్టులా మారిపోయానంటే ఇందుకు కారణం మీరు కాదా.? ఈ పాపంలో అధికారులు, ప్రజా ప్రతినిధులకు భాగం లేదా.? మోడువారిన చెట్టులా ఉన్నప్పటికీ నన్ను ఇప్పుడు కూడా వదిలిపెట్టడం లేదు కదా..! రైతులు నడిచి వెళ్లే కాలిబాటను సై తం తవ్వేశారంటే ఏమని అనుకోవాలి.. 11 కేవీ లైన్లను దెబ్బతీసేలా ఇసుక తోడేస్తున్నారంటే ఎంతని మొత్తుకోవాలి.. నా బాధ ఇప్పటికైనా మీకు అర్థమవుతోందా..?





నన్ను నాశనం చేస్తే దెబ్బతినేది మీరే కదా.. నాలో నీళ్లు ఇంకిపోతే మీ బోరుబావుల్లో నీళ్లు ఇంకిపోవా..? ఇప్పటికే నన్ను పూర్తిగా తవ్వేశారు.. ఇంకా ఎంతని తవ్వుతారు.. మట్టిని కూడా నీటితో కడిగి ఇసుకగా మార్చి అమ్ముకుంటున్నారు కదా.. నన్ను అమ్మి లక్షలు, కోట్లు సంపాదించి సొమ్ము చేసుకున్నారుగా.. ఇంకా మీకు సరిపోవడం లేదా..? అందరికీ ఆమ్యామ్యాలు అందుతున్నాయి గనుకనే నన్ను పట్టించుకోవడం లేదనే మాటలు నిజమేనా.. ? ఓ అయ్యలూ, అమ్మలూ ఇప్పటికైనా నా బాధను ఆలకించండి. నా కష్టాన్ని తీరిస్తే మీ రుణం ఊరికే ఉంచుకోను.. మళ్లీ ఇసుక మేటలు వేసి, నీటి ఊటలు ఊరించి మళ్లీ మీకే లాభం చేకూరుస్తాను.. నా బాధను తీరుస్తారు కదూ..

# ఖేడ్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నా

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 06**



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లో గల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఈరోజు నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పిటల్ లో ఏలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారు అన్నారు మరియు మనకు ఏ అవసరం ఉన్న మన తెలంగాణ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు మనకు ఏది అడిగినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు అని ఎమ్మెల్యే గారు అన్నారు మరియు హాస్పిటల్ లో వైద్యాలు ప్రజలకు మంచి వైద్యం అందించాలని యెట్టి పరిస్థితుల్లోనూ అయినంతవరకు ఈ హాస్పిటల్లోనే వైద్యం అందించాలని ఒకవేళ ఇక్కడ కానీ యెడల వేరే హాస్పిటల్లో గాని ప్రైవేట్ హాస్పిటల్ లో గాని రిఫర్ చేయాలని ఎమ్మెల్యే గారు అన్నారు అనంతరం నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా హాస్పిటల్ వైద్య సిబ్బందిలతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు నారాయణఖేడ్ ఆర్డివో అశోక్ చక్రవర్తి మరియు హాస్పిటల్ సుపరిండెంట్రమేష్ , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్, వివేకానంద కౌన్సిలర్, తహేర్ మండల అధ్యక్షులు, పండరి రెడ్డి ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీలు, శంకర్ ముదిరాజ్,వెంకట్ రావు ,జ్ఞానోభారావు పాటిల్, దిల్ దర్ ఖాన్ సాబ్,అమృత్,అర్జున్ మాజీ ఎంపీటీసీ,నర్సింలు, మరియు హాస్పిటల్ వైద్యుల బృందం మరియు హాస్పిటల్ వైద్య సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు




# ప్రజల పై మల్లన్న స్వామి ఆశీస్సులు ఉండాలి:

## నీలం మధు ముదిరాజ్

**తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి 6**

పటాన్చెరు మండలం పోచారం గ్రామంలో జరుగుతున్న మల్లికార్జున స్వామి ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భిక్షపతి,కిష్టయ్య, నాగభూషణం,మల్లేష్,సత్తయ్య, దేవరాజ్, రవి, భద్రయ్య, నవీన్,మధు, ప్రవీణ్,జాతర నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.





# పలు శుభకార్యాలలో పాల్గొన్న

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి జనవరి 6 తెలుగు వెలుగు న్యూస్**

సోమవారం పలువురు బి.ఆర్ ఎస్ నాయకుల శుభ కార్యాలలో పాల్గొన్నారు. మొదట పెద్దమందడి మండలం వెలుటూరు గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు ఇర్కిచెట్టు ఏస్తరమ్మ దేవదానం మనవరాలు లియ జన్మదిన వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన తల్లిదండ్రులు రామేశ్వరీ మధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పెబ్బేరు బి.ఆర్.ఎస్ నాయకులు ఖాజశంశుద్దీన్ కుతూరు సబియా వివాహ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి,వేణు, రాజవర్ధన్ రెడ్డి, మల్లిక్.సురేష్,అంజి. పెబ్బేరు నాయకులు వనం రాములు, కర్రే స్వామి,దిలీప్ రెడ్డి,పెద్దింటి వెంకటేష్, ఎల్లాస్వామి మజీద్ వడ్డే రమేష్ తదితరులు ఉన్నారు.





# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెట్టుబడి సాయం

## వ్యవసాయ భూములకే సాయం.. మంచి నిరర్ణయం

## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కితాబు

**హైదరాబాద్,జనవరి6తెలుగు వెలుగు:**

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పెట్టుబడి సహాయం పెంచడానికి ధైర్యం కావాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇవ్వడం మంచి నిర్ణయమని అన్నారు. రేవంత్ ప్రభుత్వ పనితీరుపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. తనకు ఫార్ములా రేసుల గురించి ఎలా తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థమైందని తెలిపారు. ప్రభుత్వం ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. ఆర్థిక పరిస్థితి వల్ల చేయలేకపోతున్నామని ప్రజలకు వివరిస్తే అర్థం చేసుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేదని చెప్పారు. దళితులకు మూడు ఎకరాల భూమి విషయంలో బీఆర్ఎస్ చేతులు ఎత్తేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం అభినందనీయమని అన్నారు. జైపాల్ రెడ్డి పేరు పెట్టడానికి కొందరు వ్యతిరేకించడం సరైంది కాదని చెప్పారు. నూటికి నూరు శాతం ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వాలు ఇప్పటిదాక లేవు అని తెలిపారు. సేద్యయోగ్యమైన భూములకే పెట్టుబడి సహాయం ఇవ్వాలని తాను కూడా సూచించానని అన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లకు, గుట్టలకు, రోడ్లకు రైతుబంధు తొలగించాలని ప్రభుత్వానికి సూచించామని అన్నారు. అసెంబ్లీకి రావడం రాకపోవడం కేసీఆర్ ఇష్టమన్నారు. తమపై అక్రమ కేసులు పెడుతున్నారని అంటున్న వాళ్లే ప్రభుత్వానికి గ్రిప్ రాలేదు అంటున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలపై కమిషన్లు వేసి ఆరు నెలలే అయింది. అప్పుడే రిజల్ట్ ఎలా వస్తుందని అన్నారు. ఏపీ ప్రభుత్వంపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. టీటీడీ దర్శనాలకు తెలంగాణ ప్రజాప్రతినిధుల లెటర్స్ అనుమతించినందుకు ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఒక ప్రభుత్వం ఆపిన పక్రియను కొత్త ప్రభుత్వం అనుమతివ్వడం అభినందనీయమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

# కూటమిలో వేలుపెట్టే ప్రయత్నంలో జగన్

## బూత్ లెవల్ నుంచి అంతా అప్రమత్తంగా ఉండాల్సిందే

## కూటమిని విచ్ఛిన్నం చేయడం జగన్ తరం కాదు

## ఐటి శాఖ మంత్రి లోకేశ్ వెల్లడి

**భీమవరం,జనవరి6తెలుగు వెలుగు:**

కూటమిలో మిస్ఫైర్, క్రాస్ ఫైర్, విడాకులు వంటివి ఉండవని ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. అయితే కూటమిని విడదీసే పనిలో సైకో వైఎస్ జగన్ ఉన్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బూత్ లెవెల్ నుంచి జాతీయ స్థాయి వరకూ మనమందరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఇటీవల తండ్రిని కోల్పోయిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మను ఆయన నివాసంలో నారా లోకేష్ పరామర్శించారు. అనంతరం కూటమిలోని పార్టీ శ్రేణులతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రతీ నెల నాలుగు వేల కోట్ల రూపాయిల లోటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నడుస్తోందన్నారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందని చెప్పారు. గత సైకో పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకబడిందని విమర్శించారు. వంద సంవత్సరాల వెనక్కి పోయిందని ఆయన సోదాహరణగా వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ.. దేశాభివృద్ధి కోసం పాటుపడుతోన్నారని పేర్కొన్నారు. మీ సమస్యలు ఏమైనా ఉంటే తనకు చెప్పాలని ఆయన కూటమిలోని పార్టీ శ్రేణులకు సూచించారు. అలాగే మీరు తనతో సమన్వయం చేసుకోండి.. లేకుంటే.. మీతో తానే సమన్వయం చేసుకుంటానని వారికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంతేకానీ విడాకులు లాంటివి మాత్రం ఉండవని కుండ బద్దలు కొట్టారు. గత ఎన్నికల్లో 94 శాతం సీట్లు ఎన్డీయే కూటమి సాధించిందని చెప్పారు. గత ఐదు సంవత్సరాలు రాష్టాన్ని సైకో పాలించాడని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ రోజుకూ తెలుగుదేశం పార్టీ అన్ కండిషనల్‌గా కొనసాగుతొందన్నారు. అయితే మనం ఏమి అడిగినా కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తుందని వివరించారు. ఎక్కడైతే పవన్ అన్నపై దాడి చేశారో.. అక్కడే తనపై దాడి చేశారన్నారు. ఆ క్రమంలో నిలబడ్డాం కానీ.. భయపడలేదని ఆయన స్పష్టం చేశారు. ఎస్ఐ వచ్చి రాత్రికి రాత్రి 52 మందిని రాజమండ్రి జైలుకు పంపించాడన్నారు. 151 స్థానాలు గెలిచిన పార్టీకి 11 స్థానాలను మాత్రమే ప్రజలు ఇచ్చారంటే.. మనం ఒళ్ళు దగ్గర పెట్టుకుని పని చేయాల్సి ఉందని కూటమిలోని పార్టీల కేడర్‌కు సూచించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఫించన్ అందిస్తుందని చెప్పారు. రాష్ట్రం కోసం.. దేశ కోసం.. మనం పని చేయాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి డెవలప్డ్ కంట్రీ గా నిలబడాలనేది ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కల అని మంత్రి నారా లోకేష్ గుర్తు చేశారు.



# మెటానిమో వైరస్ కేసులతో ఏపి అప్రమత్తం

## వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి,జనవరి6తెలుగు వెలుగు:**

కర్ణాటక, గుజరాత్‌లో హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు బయటపడిన నేపథ్యంలో అప్రమత్తమైనట్లు ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రానికి వైరస్ వల్ల ఎలాంటి ముప్పు లేదని ఇప్పటికే ఐసీఎంఆర్ ప్రకటించిందని స్పష్టం చేశారు. నూతన వైరస్‌పై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. కావాల్సిన వైద్య పరికరాలను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. 'పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌లను కూడా సిద్ధంగా ఉంచాం. యాంటీ డ్రగ్ డోస్ మందులను సిద్ధం చేస్తున్నాం. రాష్ట్రంలో నూతన ప్రొటోకాల్ అమలు చేస్తున్నాం' అని మంత్రి వెల్లడించారు.



# ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అక్షయ క్యాంటీన్ ప్రారంభించిన

## శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 06**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని ఏరియా ఆసుపత్రిలో ఈరోజు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా శ్రీమతి శ్రీ సునీత స్వామిదాస్ గారు ఏర్పాటు చేసిన అక్షయ క్యాంటీన్ ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలను లక్షాధికారులను చేయాలనే ఉద్దేశంతో ఇందిరా శక్తి పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు రుణాలను ఇచ్చి అనేకమంది మహిళలకు ఉపాధి మరియు వ్యాపారం కలిగించే విధంగా ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీపడి వారితో సరి సమానంగా ఉండాలని ఎమ్మెల్యే గారు అన్నారు అనంతరం ఎమ్మెల్యే గారు రిబ్బన్ కట్ చేసి క్యాంటీన్ ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మరియు హనుమాండ్లు,రాజేష్ చౌహన్,రామకృష్ణ, వివేకానంద, సద్దాం, మాజిద్,తదితరులు పాల్గొన్నారు





# కాకినాడ పోర్టు సెజ్ కేసు

## ఇడి ముందు హాజరైన విజయసాయి

## కెవి రావు ఎవరో తెలియదని వెల్లడి

**హైదరాబాద్,జనవరి6తెలుగు వెలుగు:**

కాకినాడ పోర్టు సెజ్‌కు సంబంధించిన కేసులో వైకాపా ఎంపీ విజయసాయి రెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ ముగిసింది. విచారణ అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరు గంటలపాటు అధికారులు ప్రశ్నించినట్లు చెప్పారు. మొత్తం 25 ప్రశ్నలు అడిగారన్నారు. 'కేవీ రావు చేసిన ఆరోపణలపై నన్ను ప్రశ్నించారు. కేవీ రావు ఎవరో నాకు తెలియదు. వైకాపా హయాంలో కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్ (కేఎస్‌పీఎల్), కాకినాడ సెజ్ (కేసెజ్)ల్లోని రూ.3,600 కోట్ల విలువైన షేర్లను కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీ రావు) నుంచి బలవంతంగా లాగేసుకున్న కేసులో ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఎంపీ విజయసాయిరెడ్డికి గతంలోనే నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని సూచించింది. పార్లమెంట్ సమావేశాల కారణంగా ఆయన హాజరుకాలేదు. దీంతో మళ్లీ నోటీసులు ఇవ్వడంతో విజయసాయిరెడ్డి విచారణకు హాజరయ్యారు. ఆయన నా పేరు ఎందుకు చెప్పారో తెలీదు. ఆయన్ని నేనెక్కడా కలవలేదు. పలు విషయాలపై నన్ను అనేకమంది కలుస్తుంటారు. కాకినాడ సీ పోర్టుపై కేవీ రావుకు నేనెప్పుడూ ఫోన్ చేయలేదు. ఆయన్ని తిరుమల స్వామి వద్దకు రావాలని కోరుతున్నా. ఆయన ఫిర్యాదులు నిజమైతే వెంకటేశ్వరస్వామి ఎదుట చెప్పాలి. స్వామి సమక్షంలోనే నిజానిజాలు మాట్లాడుకుంటాం. మే నెలలోని కాల్ డేటా రికార్డ్స్‌ని తెప్పించండి. నేను కేవీ రావుకు ఫోన్ చేసినట్లు తేలితే చేసిన తప్పును అంగీకరిస్తాను. ఒకవేళ ఆయన చెప్పింది నిజమే అయితే.. ఇద్దర్నీ ఎదురెదురుగా కూర్చోబెట్టి విచారించండి. నేను ఎంపీని. నాకు ప్రభుత్వంలో జరిగేవి తెలీదు. ఈడీ అధికారులు అడిగినప్పుడు కూడా అదే చెప్పాను. శరత్ చంద్రరెడ్డితో నాకు బంధుత్వమే తప్ప వ్యాపార సంబంధాలు లేవు. కాకినాడ పోర్ట్స్ వ్యవహారంలో నాకు లుక్‌అవుట్ నోటీసులు వచ్చేంత వరకు నాకు తెలియదు. కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు తప్పని తేలితే అతడిపై పరువు నష్టం దావా వేస్తా' అని విజయసాయిరెడ్డి అన్నారు.





# హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువ

## ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు రాక

**హైదరాబాద్,జనవరి6తెలుగు వెలుగు:**

హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. హైదరాబాద్ నగరంలో చెరువులు, పార్కులు ఆక్రమించి భవనాలు నిర్మించారంటూ ఎక్కువ శాతం ఫిర్యాదులు అందాయి. బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో సోమవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఇవాళ ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు అందాయి. వివిధ జిల్లాల నుంచీ పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో వాటిని స్వీకరించేందుకు అధికారులు నిరాకరించారు. తమ పరిధిలోకి ఆ ప్రాంతాలు రావంటూ వారిని పంపించేశారు. స్వీకరించిన 83 ఫిర్యాదులపై మూడు వారాల్లో చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు. మరోవైపు సంక్రాంతి నుంచి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సంక్రాంతికి పోలీస్ స్టేషన్లు ప్రారంభం అయితే ఇకపై అక్కడ్నుంచే కార్యకలాపాలు నిర్వహించనున్నారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు వంటి ఆక్రమణలపై ఫిర్యాదు చేయాలని భావిస్తే నేరుగా హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తి ఏర్పాట్లు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.



# కేసుల పేరిట కాంగ్రెస్ సర్కారు డైవర్షన్ డ్రామా

## కెటిఆర్‌పై కేసులు అందులో భాగమే: శ్రీనివాస గౌడ్

**హైదరాబాద్,జనవరి6తెలుగు వెలుగు:**



కేసుల పేరిట కాంగ్రెస్ సర్కారు డైవర్షన్ డ్రామాకు తెరలేపిందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. తెలంగాణ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఫార్ములా-ఈ కార్ రేస్‌ను రద్దు చేసి రాష్ట్రానికి తీరని నష్టం మిగిల్చిందని ఆరోపించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిలదీస్తున్న మాజీ మంత్రి కేటీఆర్‌ను అణచివేసేందుకే తప్పుడు కేసులు పెడుతున్నదని మండిపడ్డారు. ఏసీబీ కేసులో విచారణకు హాజరయ్యేందుకు వచ్చిన కేటీఆర్‌ను ఉద్దేశపూర్వకంగానే అడ్డుకొని అనవసర రాద్ధాంతం చేస్తున్నదని దుయ్యబట్టారు. లాయర్ల సహాయం తీసుకోవద్దంటూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు ఏడాది పాలనలో అన్ని వర్గాలకు తీరని అన్యాయం చేసిందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రైతు భరోసాను కుదించి అన్నదాతను మోసగించిందని దుయ్యబట్టారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42? కోటాను ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్నదని విమర్శించారు. ఈ విషయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే బలహీనవర్గాల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం తప్పుడు పనులు, కక్షలు పక్కనబెట్టి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల అమలుపై దృష్టి సారించాలని హితవు పలికారు.

# అర్జీలను గడువులోగా పరిష్కరించాల్సిందే

## రెవెన్యూ సదస్సుల అర్జీలపై ప్రత్యేక దృష్టిపెట్టండి

## మండలస్థాయి సమన్వయ కమిటీలు క్రియాశీలంగా పనిచేయాలి

## జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 120 అర్జీలు

**విజయవాడ,జనవరి6తెలుగు వెలుగు:**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలను నిర్దేశ గడువులోగా నాణ్యతతో పరిష్కరించాల్సిందేనని.. రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జెడ్పీ సీఈవో కె.కన్నమ నాయుడు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి పి.జ్యోతి తదితరులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మొత్తం 120 అర్జీలురాగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 44, ఎంఏయూడీకి సంబంధించి 15, పోలీస్ 14, పంచాయతీరాజ్ 11, డీఆర్‌డీఏ ఏడు, విద్య 5, లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు 4 అర్జీలు వచ్చాయి. వైద్య ఆరోగ్యానికి, మార్కెటింగ్ శాఖలకు మూడు చొప్పున రాగా ఎండోమెంట్స్, గృహ నిర్మాణ శాఖలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్ఆర్టీసీ, పౌర సరఫరాలు, విభిన్న ప్రతిభావంతులు, ఉపాధి కల్పన, మత్స్య, ఇరిగేషన్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమ శాఖలకు ఒకటి చొప్పున అర్జీలు వచ్చాయి. ఈ అర్జీలను నిర్దేశ గడువులోగా పరిష్కరించేందుకు కృషిచేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత సమస్యలపై ఆర్‌డీవోలు, తహసీల్దార్లు మరింత క్రియాశీలంగా పనిచేయాలన్నారు. సమన్వయ శాఖల అధికారుల భాగస్వామ్యంతో సమస్యల పరిష్కారానికి త్వరితగతిన కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.



# ఎంజిబిఎస్ నుంచి చంద్రాయణగుట్టకు మెట్రో

## పాతబస్తీ నిర్వాసితులకు పరిహారం అందచేత

## ఎండి ఎన్వీఎస్ రెడ్డితో కలసి అందించిన ఓవైసీ

**హైదరాబాద్,జనవరి6తెలుగు వెలుగు:**

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో రైలు భూ నిర్వాసితులకు హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మెట్రో రైలు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. రూ.741 కోట్ల వ్యయంతో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మేర మెట్రో లైను నిర్మిస్తున్నట్లు చెప్పారు. నాలుగేళ్లలో మెట్రో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మెట్రో నిర్మాణంలో జర్మన్ సాంకేతికత వినియోగిస్తామని చెప్పారు. భూ నిర్వాసితులకు గజానికి రూ. 81వేల పరిహారం చెల్లిస్తున్నట్లు తెలిపారు. తొలుత సోమవారం 40 మందికి చెక్కుల పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మొదటి దశలోనే పూర్తి చేయాల్సి ఉండగా.. ఆస్తుల సేకరణ, అలైన్‌మెంట్ వివాదాలతో పదేళ్లుగా నిలిచిపోయింది. దీంతో రెండో దశలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైన రైట్ ఆఫ్ వే కోసం ముందుగా రహదారులు విస్తరించాలి. సర్వే చేపట్టగా 1100 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని అధికారులు తేల్చారు. ఇందుకు సంబంధించి భూసేకరణ నోటిఫికేషన్లు విడతల వారీగా జారీ చేశారు. చదరపు గజానికి రూ.81 వేలుగా పరిహారం ఇవ్వడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నిర్ణయించారు.




# టిడిపి నేతలపై దాడి కేసు

## పిన్నెల్లి అనుచరుడు కిశోర్‌కు రిమాండ్

**పల్నాడు,జనవరి6తెలుగు వెలుగు:**



టిడిపి నేతలు బొండా ఉమా మహేశ్వరరావు, బుద్దా వెంకన్నపై దాడి కేసులో నిందితుడు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు తురకా కిశోర్‌కు మాచర్ల జూనియర్ సివిల్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. హైదరాబాద్‌లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిసేందుకు వస్తున్నాడన్న సమాచారం మేరకు విజయపురి సౌత్ ఠాణా ఎస్సై షఫీ బృందం రెండ్రోజుల క్రితం హైదరాబాద్‌కు వెళ్లింది. ఈ క్రమంలో ఉదయం కిశోర్‌ను, అతని సోదరుడు శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకుని.. మాచర్లకు తీసుకొచ్చారు. కిశోర్‌పై మూడు హత్యాయత్నాలతోపాటు మరో ఏడు ఇతర కేసులున్నాయి. ఆదివారం అతడిని హైదరాబాద్‌లో అరెస్టు చేసిన ఏపీ పోలీసులు.. కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం రెండు వారాల రిమాండ్ విధించింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అరాచకాలకు పాల్పడటంతో నమోదైన కేసుల నేపథ్యంలో మే 22న పిన్నెల్లి సోదరులు హైదరాబాద్‌కు పారిపోయారు. అప్పటి నుంచి వారి అనుచరులు కూడా అజ్ఞాతంలోకి వెళ్లారు. తరువాత పిన్నెల్లి సోదరులిద్దరూ ముందస్తు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆరు నెలలుగా కిశోర్.. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న తన అన్న శ్రీకాంత్ వద్దే ఉన్నట్లు సమాచారం. గత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వైకాపా నేతలు మాచర్ల నియోజకవర్గంలోని బొదిలవీడులో తెదేపా వారిని నామినేషన్లు వేయనీయకుండా కిశోర్ అడ్డుకున్నారు. దీంతో పార్టీ ఎన్నికల పరిశీలకులుగా బొండా ఉమ, బుద్దా వెంకన్నలను చంద్రబాబు అక్కడికి పంపారు. వీరి కారు మాచర్ల సాగర్ రింగ్‌రోడ్డు వద్దకు రాగానే కర్రలు, కత్తులతో సిద్ధంగా ఉన్న వైకాపా నేతలు దాడులకు తెగబడ్డారు. బొండా ఉమ, బుద్దా వెంకన్నలు ప్రయాణిస్తున్న కారు అద్దాల్లో నుంచి పెద్ద కర్రలతో కిశోర్ వారిపై దాడి చేశాడు. ఈ వీడియోలు అప్పట్లో సంచలనం రేకెత్తించాయి. ఆ దాడిలో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. అతడిపై చర్యలు తీసుకోవాలంటూ తెదేపా నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని ఆదివారం అరెస్టు చేశారు.

# మార్కెట్లపై చైనా వైరస్ ప్రకంపనలు

## భారీగా నష్టపోయిన షేర్ మార్కెట్

**ముంబై,జనవరి6తెలుగు వెలుగు:**

కొత్త వైరస్ ప్రకంపనలతో షేర్ మార్కెట్ కుదేలయ్యింది. మరోసారి వైరస్ గుబులు మొదలైంది. దేశంలో హెచ్ఎంపీవీ కేసులు వెలుగు చూసిన వేళ సూచీలు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీలను పడేశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర పతనం అవ్వగా.. నిఫ్టీ 23,550 స్థాయికి చేరింది. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో చైనా సహా మరికొన్ని దేశాలపై టారిఫ్‌ల భయం వెంటాడుతోంది. దీంతో జపాన్ నిక్కీ, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్, ఐటీసీ, టాటా స్టీల్ వంటి అధిక వెయిటేజీ ఉన్న స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీల పతనానికి కారణమయ్యాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో ఎఫ్ఐఐల అమ్మకాలు కొనసాగుతుండడం మన మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడికి కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర క్షీణించి రూ.439 లక్షల కోట్లకు చేరింది. ఉదయం సెన్సెక్స్ 79,281.65 (క్రితం ముగింపు 79,223.11) పాయింట్ల వద్ద ఎ÷–లాట్‌గా ప్రారంభమైంది. ఉదయం కాసేపు లాభనష్టాల మధ్య చలించింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారుల్లో హెచ్ఎంపీవీని గుర్తించినట్లు వార్తలు రావడంతో సూచీల పతనం ప్రారంభమైంది.అనంతరం భారీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 77,781.62 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1258.12 పాయింట్ల నష్టంతో 77,964.99 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 388.70 పాయింట్లు నష్టపోయి 23,616.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 3 పైసలు క్షీణించి 85.82గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో టైటాన్, సన్‌ఫార్మా షేర్లు మినహా మిగిలిన అన్ని కంపెనీల షేర్లూ నష్టాల్లో ముగిశాయి. టాటా స్టీల్, ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 76.30 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2645 డాలర్ల వద్ద కొనసాగుతోంది. చైనాలో వెలుగుచూసిన హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు భారత్‌లోనూ నమోదుకావడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం ఎ÷–లాట్‌గా సూచీలు ప్రారంభం కాగా.. బెంగళూరులో 2, గుజరాత్‌లో ఒక కేసు నమోదైనట్లు వార్తలు రావడం కలకలం రేపింది. ఈ వార్తలు ప్రధానంగా సూచీలను పడేశాయి.



# తమిళనాడు అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్

**చెన్నై, జనవరి 6 తెలుగు వెలుగు:**

తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. జాతీయ గీతాన్ని అవమానించినట్లు ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల తొలి రోజు సంప్రదాయంగా సభ నుద్దేశించి ప్రసంగించేందుకు ఆయన నిరాకరించి వెళ్లిపోయారు. ఆ రాష్ట్రంలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సంప్రదాయం ప్రకారం సభ సమావేశమైనప్పుడు రాష్ట్ర గీతం తమిళ్ థాయ్ వాల్తు, సభ ముగిసిన తర్వాత చివరలో జాతీయ గీతం ఆలపిస్తారు. అయితే ఈ నిబంధన మార్చాలని గవర్నర్ రవి డిమాండ్ చేశారు. సభ ప్రారంభంలో కూడా జాతీయ గీతం ఆలపించాలని సభా నాయకుడైన సీఎం స్టాలిన్, స్పీకర్ ఎం అప్పావును కోరారు. వారు నిరాకరించడంతో గవర్నర్ రవి సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ నేపథ్యంలో గవర్నర్ చదవాల్సిన సంప్రదాయ ప్రసంగాన్ని స్పీకర్ ఎం అప్పావు చదివి వినిపించారు. కాగా, అసెంబ్లీ నుంచి గవర్నర్ రవి వాకౌట్‌పై రాజ్‌భవన్ ఒక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీలో భారత రాజ్యాంగం, జాతీయ గీతాన్ని మరోసారి అవమానించినట్లు ఆరోపించింది. 'జాతీయ గీతాన్ని గౌరవించడం మన రాజ్యాంగంలో పొందుపరిచిన మొదటి ప్రాథమిక విధి. అన్ని రాష్ట్రాల శాసనసభల ప్రారంభం, చివరిలో జాతీయ గీతాన్ని పాడతారు. ఇవాళ తమిళనాడు అసెంబ్లీ ప్రారంభంలో తమిళ గీతం మాత్రమే పాడారు. జాతీయ గీతం కూడా పాడాలన్న గవర్నర్ విన్నపాన్ని నిరాకరించారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగాన్ని, జాతీయతను అగౌరవపరిచే విషయంలో గవర్నర్ తీవ్ర ఆందోళన చెంది సభ నుంచి



వెళ్లిపోయారు' అని పేర్కొంది. మరోవైపు గత ఏడాది ఫిబ్రవరిలో కూడా గవర్నర్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. ప్రసంగం ప్రతి పెద్దగా ఉందని ఆరోపించారు. అలాగే బీఆర్ అంబేద్కర్, పెరియార్, సీఎన్ అన్నాదురై పేర్లతో పాటు 'ద్రావిడియన్ మోడల్' అనే పదం, శాంతిభద్రతలకు సంబంధించిన ప్రసంగంలోని భాగాలను చదవడానికి ఆయన నిరాకరించి సభ నుంచి వెళ్లిపోయారు.

# రెరా వ్యవహారాలన్నీ ఇక ఆన్‌లైన్‌లోనే

## రెరా పెండింగ్ దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్

## అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం

**విజయవాడ,జనవరి6 తెలుగు వెలుగు:**

ఆఫ్‌లైన్ కాకుండా ఇక ఆన్‌లైన్‌లోనే రెరా కార్యకలాపాలు వచ్చే నెల నుంచి అమలు చేసేలా చూస్తామని పురపాలకశాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. రెరాలో ఆలస్యాలపై వచ్చిన ఫిర్యాదులపై స్పందిస్తూ..రెరా అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడంపై మంత్రి ఫైర్ అయ్యారు. ఏపీ రెరాలో పెండింగ్ దరఖాస్తులపై మంత్రి ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రేరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెరాలో అనుమతుల కోసం నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి పలువురు బిల్డర్లు, డెవలపర్లు తీసుకొచ్చారు. ఎనిమిది నెలలుగా ఎందుకు దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే దరఖాస్తుదారులను వేధింపులకు గురి చేస్తునట్లు మంత్రికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని కొంతమంది అధికారుల తీరుపై మండిపడ్డారు. అంశాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై మంత్రి నారాయణ ఆరా తీశారు. రెరా అధికారులతో నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఏపీ రెరాకు సంబంధించి అనేక వినతులు వచ్చాయని.. 167 దరఖాస్తులు షార్ట్ ఫాల్స్ పంపారని తెలిపారు. పరిష్కారం కావడంలేదని కొన్ని ఫిర్యాదులు వచ్చాయన్నారు. మా సమాచారం అందుకుని 30 మంది క్లయింట్లు, ప్రతినిధులు వచ్చారు. అనేక అంశాల పై ఈరోజు వారితో చర్చించాం. ఇబ్బందులు పరిష్కారం కోసం కొన్ని సూచనలు చేశాం. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించాం. కమిటీ వేసి మరింత సరళతరంగా ఉండేలా చూస్తాం. అపార్ట్‌మెంట్, విల్లాలుకొనే వారు నష్టపోకుండా చూస్తాం. ప్రకటనలు చూసి కొనేవారు మోసపోకూడదనే రెరా తీసుకు వచ్చాం. అక్కడ ఉన్న సదుపాయాలు అగ్రిమెంట్ ప్రకారం ఉన్నాయా లేదా అనేది రెరా అథారిటీ పరిశీలిస్తుంది. నాలుగైదు అంశాలు మినహా అన్ని సమస్యలు పరిష్కరించాం' అని మంత్రి వెల్లడించారు. 2016 లో రెరా చట్టం అమల్లోకి వస్తే 2017 నుంచి నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు. 167 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా ఈనెలాఖరుకు పరిష్కరించాలని ఆదేశించామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని.. ఇప్పుడు వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్‌లో జరిగే విధానాన్ని ఆన్ లైన్‌లోకి



తెస్తామన్నారు. టీడీఆర్ బాండ్‌లను తాత్కాలికంగా అన్ని చోట్లా ఆపామన్నారు. తణుకు అంశంపై విచారణ పూర్తి అయ్యాక సీఎం చంద్రబాబుతో చర్చిస్తామని తెలిపారు. శుక్రవారం , శనివారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్‌లతో మాట్లాడానని.. ఈరోజు సాయంత్రం కూడా కాన్ఫరెన్స్ పెట్టినట్లు చెప్పారు. 822 టీడీఆర్‌లు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈనెలాఖరులోపు వీటిని కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశఆరు. విశాఖలో అత్యధికంగా 184 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ బాగా అభివృద్ధి చెందాలని.. అనుమతుల విషయంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని చెప్పారు. అన్ని రకాల నిబంధనలు పరిశీలించి సరళ తరం చేస్తామన్నారు. సెంట్రల్ యాక్ట్ ప్రకారం లిబరైజ్ చేస్తున్నామని వెల్లడించారు. బిల్డర్లు కూడా నిబంధనలు పాటించి నిర్మాణాలు చేయాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని.. సద్వినియోగం చేసుకోవాలన్నారు. చాలా మంది బిల్డింగ్‌లు నిర్మించారని.. సెంట్రల్ యాక్ట్ ప్రకారం మార్పులను రెరా సూచనలు చేస్తుందన్నారు. బిల్డర్లకు పూర్తిగా చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేయాల్సిందే అని స్పష్టం చేశారు. డబ్బు పెండింగ్‌లో ఉన్నప్పటికీ కొంతమంది ఫిర్యాదు చేస్తున్నారన్నారు. కోర్టులో ఉన్న అంశాలు అక్కడ పరిష్కారం అయ్యాకే అనుమతి ఇస్తామని తెలిపారు. నూతననంగా విధి విధానాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ' రెరాపై ఫిర్యాదులు వచ్చాయనే నేను ఈరోజు పరిశీలించా. యాక్ట్‌లో లేని అంశాలు కొన్ని పెట్టినందున కొన్ని ఇబ్బందులు వచ్చాయి.

# మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కేసు

## గురువారానికి వాయిదా వేసిన ధర్మాసనం

**న్యూఢిల్లీ,జనవరి6తెలుగు వెలుగు:**

జర్నలిస్టుపై దాడి కేసులో సినీ నటుడు మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వాయిదా వేసింది. సోమవారం మోహన్ బాబు బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ అందుబాటులో లేకపోవడంతో మోహన్ బాబు తరపు న్యాయవాది ధర్మాసనాన్ని పాస్ ఓవర్ కోరారు. అయితే ఇందుకు న్యాయమూర్తులు అంగీకరించ లేదు. దీంతో కేసు విచారణను గురువారానికి వాయిదా వేశారు. కొద్దిసేపటి తర్వాత సుప్రీంకోర్టు వద్దకు ముకుల్ రోహత్గీ చేరుకున్నారు. బెయిల్ పిటిషన్‌పై విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ససేమిరా అన్న ధర్మాసనం.. గురువారానికి కేసు విచారణను వాయిదా వేసినట్లు తెలిపింది. గత సంవత్సరాంతంలో మంచు మోహన్ బాబు ఫ్యామిలీలో వివాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించింది. ఆస్తి పంపకాల్లో తేడాలు రావడంతో మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య వివాదం చెలరేగింది. ఈ వివాదంలో మోహన్ బాబు, విష్ణు ఒక సైడ్ ఉండగా.. మనోజ్ మాత్రం మరో సైడ్ అయిపోయారు. ఈ నేపథ్యంలో విష్ణు, మనోజ్ మధ్య తీవ్ర గొడవలు చోటు చేసుకున్నాయి. ఇద్దరూ పెద్దఎత్తున బౌన్సర్ల పెట్టి మరీ ఘర్షణకు దిగారు. అయితే డిసెంబర్ 10వ తేదీన హైదరాబాద్ జల్‌పల్లిలోని తన నివాసంలోకి మనోజ్‌ను రానీయకుండా మోహన్ బాబు ఆపేశారు. అదే ఇంట్లో తన కుమార్తె ఉండడంతో మనోజ్ పెద్దఎత్తున తన అనుచరులు, జర్నలిస్టులతో ఇంట్లోకి ప్రవేశించేందుకు యత్నించారు. గేట్లు బద్దలు కొట్టి మరీ లోపలికి వెళ్లారు. గేట్లు బద్దలు కొట్టుకుని మనోజ్ ప్రవేశించడంతో మోహన్ బాబు ఇంటి నుంచి బయటకు వచ్చారు. ఇదే సమయంలో ఓ టీవీ ఛానల్‌కు చెందిన జర్నలిస్టు ఆయన్ను ప్రశ్నించేందుకు ప్రయత్నించారు. దీంతో ఆగ్రహించిన మోహన్ బాబు.. రిపోర్టర్ వద్ద ఉన్న మైక్ లాక్కొని అతడిపైనే దాడి చేశారు. దీంతో జర్నలిస్టు తలకు తీవ్రగాయాలు అయ్యాయి. ఘటనపై బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అయితే పోలీసులు తనను అరెస్టు చేయకుండా ఆదే చాలంటూ తెలంగాణ హైకోర్టును మోహన్ బాబు ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతని పిటిషన్‌ను



కొట్టివేసింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును మోహన్ బాబు ఆశ్రయించారు. కాగా, ఇవాళ జరగాల్సిన విచారణను అత్యున్నత న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది.

# ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447

## మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814

## పురుష ఓటర్లు 2,02,88,543

## వివరాలు వెల్లడించిన ఎపి ఎన్నికల సంఘం

**అమరావతి,జనవరి6 తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్‌లో 2025 జనవరి 1 నాటికి తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447గా ఉందని ఎన్నికల సంఘం వెల్లడించింది. వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814, పురుష ఓటర్లు 2,02,88,543 మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు 66,690 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 3400 మంది ఉన్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది.18-19 ఏళ్ల మధ్య వయసున్న ఓటర్లు 5,14,646 మంది ఉన్నారు. రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని పేర్కొంది.ఏపీలో తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి.. ఆ తుది జాబితా ప్రకారం ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447కు పెరిగింది.. అందులో పురుష ఓటర్ల సంఖ్య 2,03,52,816గా ఉండగా.. మహిళా ఓటర్ల సంఖ్య 2,10,84,231గా ఉంది.. ఇక, థర్డ్ జెండర్ ఓటర్ల సంఖ్య 3400గా ప్రకటించింది ఈసీ.. వెలగపూడి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి ఈ జాబితాను విడుదల చేశారు.. గతంలో పోలిస్తే పోలింగ్ స్టేషన్ల సంఖ్య 46,165 నుండి 46,397కి పెరిగింది. ముసాయిదా ఓటర్ల జాబితాలు గత ఏడాది అక్టోబర్ 29వ తేదీన ప్రచురించబడ్డాయి.. అయితే, అభ్యంతరాలను 28 నవంబర్ 2024 వరకు స్వీకరించామని.. అభ్యంతరాలకు పరిష్కారం చూపి, కొత్త ఓటర్లను చేర్చిన తర్వాత తుది ఓటర్ల జాబితాలు 6 జనవరి 2025న ప్రచురించినట్లు ఈసీ పేర్కొంది.. దీంతో.. గతంలో 2,02,83,021 ఉన్న పురుష ఓటర్ల సంఖ్య 2,02,88,543కి పెరగగా.. మహిళా ఓటర్ల సంఖ్య 2,10,67,377 నుంచి 2,10,81,814 చేరింది.. ఇక థర్డ్ జెండర్ ఓట్లు 3,394 నుంచి 3,400కి పెరగగా.. మొత్తం ఓటర్ల సంఖ్య 4,13,53,792 నుంచి 4,13,73,757 పెరిగినట్టు ఈసీ పేర్కొంది.. సర్వీస్‌లో ఉన్న పురుష ఓటర్లు 64,273.. మహిళా ఓటర్లు 2,417.. ఇతర సర్వీసుల్లో ఉన్న ఓటర్లలో పురుషులు 2,03,52,816 మంది.. మహిళా ఓటర్లు 2,10,84,231.. థర్డ్ జెండర్ 3,400గా ఉండడంతో.. మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,20,935 నుంచి 4,14,40,447కి పెరిగినట్టు ఏపీ ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది ..

# భారత్‌లో ప్రవేశించిన హెచ్‌ఎంపీవీ

## రెండు కేసులు నమోదు... ధృవీకరించిన అధికారులు

## భయాందోళనలు ప్రజలు

న్యూఢిల్లీ,జనవరి 6తెలుగు వెలుగు :

కరోనా వైరస్‌కు పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. వైరస్ రోగులతో అక్కడి ఆసుపత్రులు, శ్మశానవాటికలు కిక్కిరిసిపోతున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా హెచ్‌ఎమ్‌పీవీ వైరస్ ఇతర దేశాలకు కూడా వ్యాపిస్తోంది. తాజాగా భారత్‌లో రెండు రెండు కేసులు వెలుగుచూశాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ధృవీకరించింది. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్షణాలు, నివారణ చర్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. హ్యూమన్ మెటాన్యూమోవైరస్‌ను(హెచ్‌ఎంపీవీ) మొదట 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి.

**లక్షణాలు ఏంటి?**

హెచ్‌ఎంపీవీ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.

**ఎలా సోకుతుంది?**

దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. వైరస్‌తో కలుషితమైన వస్తువులను తాకి,



అవే చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకినా వైరస్ సోకుతుంది. ఎక్కువ ముప్పు ఎవరికి? పిల్లలు, వయోధికులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్‌ఎంపీవీ ముప్పు అధికం.

**హెచ్‌ఎంపీవీ ఎలా నివారించాలి?**

తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్ల పాటు చేతులను శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని ముట్టుకోవద్దు. అనారోగ్య లక్షణాలతో ఉన్న వారికి కొంచెం దూరంగా మసులుకోవాలి.

తరచూ ముట్టుకునే వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.

లక్షణాలు ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి. తరచూ కనీసం 20 సెకన్ల పాటు సబ్బు, నీటితో శుభ్రం చేసుకోవాలి. వ్యక్తిగత వస్తువులు ఇతరులు వినియోగించడానికి ఇవ్వొద్దు. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం అవడం మంచిది.

**హెచ్‌ఎంపీవీకి వ్యాక్సిన్ ఉందా?**

హెచ్‌ఎంపీవీ నివారణకు వ్యాక్సిన్ లేదు. వ్యాధి లక్షణాలను తగ్గించేందుకు, మరిన్ని సమస్యలు తలెత్తకుండా నివారణగా మాత్రమే వైద్య చికిత్సను అందిస్తున్నారు.

# రైతు భరోసాపై నాట్లు వేస్తున్న కూలీల నిరసన

## వరంగల్ డిక్లరేషన్ పత్రాలను దహనం చేసిన కూలీలు

వనపర్తి,జనవరి 6 తెలుగు వెలుగు:

రైతు భరోసాపై కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల నుంచి ఆందోళనలు మొదలయ్యాయి. తాజాగా వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామంలో మహిళా కూలీలు నాట్లు వేస్తున్న నిరసన వ్యక్తం చేశారు. 'రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయాం. మహిళకు రూ.2,500 ఇస్తామంటే గంప గుత్తగా ఓట్లు వేశాం. కానీ కేసీఆర్ హయాంలో వచ్చే రైతు బంధును బొందపెట్టి మానోట్లో మట్టి కొట్టారు' అని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఎకరానికి ?15,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. సంపూర్ణ రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చేవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం పెద్దగూడెం చౌరస్తాలో రైతులు వరంగల్ డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ ఆ హామీల పత్రాలను భోగిమంటల్లో వేసి కాల్చి తమ నిరసన వ్యక్తం చేశారు.



# ఇంజిన్‌లో మంటలు.. తప్పిన పెను ప్రమాదం

న్యూఢిల్లీ,జనవరి 6తెలుగు వెలుగు :

నేపాల్‌లో ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. బుద్ధ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానంఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో విమానాన్ని కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. బుద్ధ ఎయిర్‌లైన్స్ విమానం సోమవారం సిబ్బంది సహా మొత్తం 76 మంది ప్రయాణికులతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి భద్రాపూర్‌కు బయల్దేరింది. అయితే, విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే సాంకేతిక సమస్య తలెత్తింది. ఎడమవైపు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన పైలట్ ఈ విషయాన్ని వెంటనే అధికారులకు తెలియజేశారు. అనంతరం విమానాన్ని త్రిభువన్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించి అక్కడ సేఫ్‌గా ల్యాండ్ చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమస్యపై ఎయిర్‌లైన్స్ స్పందించింది. విమానం ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తినట్లు వివరించింది. 'ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని తిరిగి కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించాం. ఉదయం 11:15 గంటలకు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. మా సాంకేతిక బృందం ప్రస్తుతం విమానాన్ని తనిఖీ చేస్తోంది. మరో విమానంలో ప్రయాణికులను భద్రాపూర్‌కు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం' అని బుద్ధ ఎయిర్‌లైన్స్ ఎక్స్ వేదికగా తెలిపింది.



# టూరిస్టు వెహికల్ ముందు ఖడ్గమృగం

## పడిపోయిన తల్లీకూతురు

న్యూఢిల్లీ,జనవరి 6తెలుగు వెలుగు :

పార్క్‌లో సఫారీకి వెళ్లిన కొందరు టూరిస్ట్‌లకు భయంకరమైన అనుభవం ఎదురైంది. టూరిస్ట్ వెహికల్ నుంచి ప్రమాదవశాత్తూ తల్లీ కూతురు కిందపడిపోయారు. ఈ ఘటనలో వారిద్దరూ త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. అస్సాం రాష్ట్రంలోని కాజీరంగ్ నేషనల్ పార్క్‌లో ఎన్నో అడవి జంతువులుంటాయి. అందులో ముఖ్యంగా ఒక కొమ్ము కలిగిన ఖడ్గమృగాలు చాలా ప్రత్యేకం. దేశంలోకెల్లా ఈ ఖడ్గమృగాలు కాజీరంగ్ పార్క్ లో తప్ప మరెక్కడా లేవు. చాలా అరుదుగా కనిపించే ఈ ఖడ్గమృగాలను చూసేందుకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. అలా సఫారీకి వెళ్లిన తల్లీ కూతురికి ఊహించని అనుభవం ఎదురైంది. పర్యాటకులతో మూడు జీపులు ఒంటి కొమ్ము ఖడ్గమృగాలు ఉన్న చోటుకు రైడ్‌కు వెళ్లాయి. ఈ క్రమంలో రెండు వెహికల్స్ రైట్ తీసుకుంటుండగా.. ఓ జీపులోని తల్లీ కూతురు ఒక్కసారిగా రోడ్డుపైకి ఎగిరి పడ్డారు. ఖడ్గమృగం ముందు పడిపోయారు. ఇంతలో వారికి సమీపంలో ఉన్న మరో రినో మూడో జీపువైపుకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ తల్లీ కూతురు త్రుటిలో తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.



# సంక్రాంతి రద్దీకి ప్రత్యేక రైళ్లు

## పలు రూట్లలో ప్రకటించిన దక్షిణమధ్య రైల్వే

హైదరాబాద్,జనవరి6తెలుగు వెలుగు:




సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. కాచిగూడ/చర్లపల్లి నుంచి శ్రీకాకుళం రోడ్ మధ్య ఆరు ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్లు వెల్లడించింది. జనవరి 11, 12, 15, 16 తేదీల్లో కాచిగూడ - శ్రీకాకుళం రోడ్ మధ్య ఈ రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. అలాగే, చర్లపల్లి- శ్రీకాకుళం రోడ్డుకు 8, 9 తేదీల్లో రెండు రైళ్లు సర్వీసులందిస్తాయి. కాచిగూడ - శ్రీకాకుళం రోడ్ (07615) రైలు జనవరి 11, 15 తేదీల్లో సాయంత్రం 5.45 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు శ్రీకాకుళం రోడ్‌కు చేరుకుంటుంది. అలాగే, జనవరి 12, 16 తేదీల్లో శ్రీకాకుళం రోడ్ నుంచి మధ్యాహ్నం 2.45 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.35 గంటలకు కాచిగూడ చేరుకోనుంది. ఈ రైలు మల్కాజ్‌గిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, పొందూరు స్టేషన్లలో ఆగనుంది. ఈ రైలులో అన్నీ థర్డ్ ఏసీ కోచ్‌లే. చర్లపల్లి - శ్రీకాకుళం రోడ్ ప్రత్యేక రైలు (07617) జనవరి 8న చర్లపల్లిలో రాత్రి 7.20 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు శ్రీకాకుళం రోడ్‌కు చేరుకోనుంది. అలాగే, శ్రీకాకుళం రోడ్- చర్లపల్లి (07618) రైలు.. జనవరి 9న మధ్యాహ్నం 2.45 గంటలకు శ్రీకాకుళంలో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. ఈ రైలులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు స్లీపర్, జనరల్ కోచ్‌లు ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ. శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రైలు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, పొందూరు స్టేషన్లలో ఆగనుంది.

# బస్తర్‌లో జర్నలిస్టు హత్య.. హైదరాబాద్‌లో నిందితుడి అరెస్టు

హైదరాబాద్, జనవరి 6 తెలుగు వెలుగు:

ఛత్తీస్‌ఘడ్‌లోని బస్తర్ జిల్లాలో జరిగిన జర్నలిస్టు ముకేశ్ మర్డర్ కేసుతో లింకున్న వ్యక్తిని హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. ఆ హత్య కేసులో అతన్ని ముఖ్య అనుమానితుడిగా భావిస్తున్నారు. బీజాపూర్ పోలీసు శాఖకు చెందిన సిట్ బృందం అతన్ని అరెస్టు చేసింది. సురేశ్ చంద్రాకర్ సోదరులైన రితేశ్ చంద్రాకర్, దినేశ్ చంద్రాకర్, మహేంద్రను అరెస్టు చేసినట్లు బస్తర్ పోలీసులు తెలిపారు. రితేశ్‌ను రాయ్‌పూర్‌లో.. దినేశ్, మహేంద్రలను బీజాపూర్‌లో అరెస్టు చేశారు. హైదరాబాద్‌లో మరింత లోతుగా గాలింపు చేస్తున్నామన్నారు. జర్నలిస్టు ముకేశ్ చంద్రాకర్ మర్డర్ కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు సురేశ్‌ను అరెస్టు చేసినట్లు బీజాపూర్ సిట్ ఇంచార్జ్ మయాంక్ గురుజార్ తెలిపారు. హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి అరెస్టు చేసినట్లు చెప్పారు.



# ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

## తొమ్మిదిమంది భద్రతా బలగాల హతం

## మరో ఆరుగురి పరిస్థితి విషమం

## బీజాపూర్ ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు

రాయపూర్,జనవరి6తెలుగు వెలుగు:

ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. కుత్రు అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతర పెట్టి పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా ఉదయం జవాన్లు కుత్రు అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తుండగా.. వారిని లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఐఈడీ పేల్చివేశారు. గతకొన్నాళ్లుగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా జిల్లాల్లో మావోయిస్టుల కదలికలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య తరచూ కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. శనివారం అర్ధరాత్రి ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా..ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం భద్రతా దళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మందుపాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.. మరణించిన తొమ్మిది మందిలో ఎనిమిది మంది దంతెవాడ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. దంతేవాడ, నారాయణపూర్- బీజాపూర్ జిల్లాల నుంచి బృందాలు పాల్గొన్న జాయింట్ ఆపరేషన్ తర్వాత సిబ్బంది తిరిగి వస్తున్నారని, ఈ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని బస్తర్ ఎఉ తెలిపారు. దివారం బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మరణించారు. ఆదివారం 4 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. సోమవారం మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్కౌంటర్ నారాయణపూర్ -దంతేవాడ జిల్లాల సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్‌మాడ్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగింది.



# పీఎంఎఫ్‌ఎంఈ రిసోర్స్ పర్సన్స్ ఎంపికకు దరఖాస్తులు

## అర్హులైన వారు ఈ నెల 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,జనవరి6తెలుగు వెలుగు:

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎస్ఈఈడీఏపీ), డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పీఎంఎఫ్ఎంఈ) పథకం కింద జిల్లా రిసోర్స్ పర్సన్స్ ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పథకం ద్వారా క్రెడిట్ లింక్డ్ సబ్సిడీతో చిన్నతరహా ఆహార ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్‌ను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా రిసోర్స్ పర్సన్స్‌గా నియమించడం జరుగుతుందన్నారు. ప్రతి మండలానికి ఇద్దరు రిసోర్స్ పర్సన్లను రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పథకానికి అర్హులను గుర్తించడం, పథకం వివరాలు వివరించడం, డీపీఆర్‌ల రూపకల్పన, రుణాలను సమకూర్చడంలో సహాయం వంటి పనులు రిసోర్స్ పర్సన్లు నిర్వహిస్తారన్నారు. రిసోర్స్ పర్సన్లకు స్థిరమైన వేతనం కాకుండా ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని, పథకం కింద లబ్ధిదారుడు బ్యాంకు రుణం పొందిన తర్వాత రూ. 10 వేలు, డీపీఆర్ ప్రకారం యూనిట్ స్థాపన, అధికారికత పూర్తయిన తర్వాత మరో రూ. 10 వేలు అందిస్తారని వివరించారు. 2024, నవంబర్ 1 నాటికి 21-30 ఏళ్లుండి, డిగ్రీ చదువుకున్న యువతీయువకులు రిసోర్స్ పర్సన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని, స్మార్ట్ ఫోన్ కలిగి ఉండటంతో పాటు ఇంటర్నెట్, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లేదా నేచురల్ డెవలప్‌మెంట్ కార్యకలాపాల్లో అనుభవమున్న వారికి లేదా స్థానిక మండలాల వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.



# సంగారెడ్డి జిల్లాలో దారుణం

## సాఫ్ట్‌వేర్ దంపతుల ఆత్మహత్య

సంగారెడ్డి, జనవరి 6 తెలుగు వెలుగు:

సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దంపతులు ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. సందీప్, కీర్తి అనే దంపతులు కుటుంబ కలహాలతో విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# పార్వతీదేవిగా కాజల్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తుంది. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు మోహన్ లాల్, శరత్ కుమార్ తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా స్టార్ బ్యూటీ కాజల్ అగర్వాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ శివుడి భార్య పార్వతి దేవిగా కనిపించబోతుంది. "ముల్లోకాలు ఏలే తల్లి ! భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి ! శ్రీ కాళ హస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక !" అంటూ ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో పరమశివుడి పాత్రలో అక్షయ్ కుమార్ నటిస్తుండగా.. పార్వతి పాత్రలో కాజల్ నటిస్తున్నట్లు వెల్లడించింది.

# ఎమర్జెన్సీ ట్రైలర్ రిలీజ్

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ'. దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. అయితే రీసెంట్‌గా సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో 1975 నుంచి 1977 వరకు 21 నెలల పాటు 'ఎమర్జెన్సీ' విధించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో భారత ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మీడియా ఎలా అణచివేయబడింది. వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాను జీ స్టూడియోస్, మణికర్ణిక ఫిలిమ్స్ బ్యానర్లు నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి, మిలింద్ సోమన్, శ్రేయాస్ తల్పాడే తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# అల్లు అర్జున్‌కి హైదరాబాద్ రాంగోపాల్ పేట్ పోలీసులు మరోసారి నోటీసులు

సినీ నటుడు అల్లు అర్జున్‌కి హైదరాబాద్ రాంగోపాల్ పేట్ పోలీసులు మరోసారి నోటీసులు పంపారు. సంధ్య థియేటర్ ఘటనలో గాయపడి.. సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు అల్లు అర్జున్ వెళుతున్నాడని సమాచారం అందుకున్న పోలీసులు బన్నీకి ఆదివారం నోటీసులు పంపిన సంగతి తెలిసిందే. ఈ నోటీసులలో అల్లు అర్జున్ ఆసుపత్రికి వస్తున్నాడని మాకు సమాచారం అందింది. దయచేసి మీరు ఇక్కడ రావొద్దని పోలీసులు సూచించారు. ఒకవేళ పరామర్శకు వస్తే తమ సూచనలు పాటించాలన్నారు. ఏదైనా జరిగితే అల్లు అర్జున్ బాధ్యత వహించాల్సి వస్తుందని నోటీసుల్లో పేర్కొన్నారు. దీంతో తన పర్యటనను అల్లు అర్జున్ వాయిదా వేసుకున్నట్లు తెలిసింది. ఇదిలావుంటే అల్లు అర్జున్‌కి మరోసారి నోటీసులు పంపారు రాంగోపాల్ పేట్ పోలీసులు. శ్రీతేజ్‌ను పరామర్శించాలంటే ముందుగా తమకు సమాచారం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. శ్రీతేజ్‌ని ఎప్పుడు చూడాలి అనుకున్న మాకు ముందుగానే సమాచారం ఇవ్వాలని, ఆ తర్వాత మాత్రమే అక్కడికి వెళ్లాలని పోలీసులు సూచించారు.



# అజిత్‌కుమార్ వర్సెస్ ప్రభాస్..

## రాజాసాబ్, గుడ్ బ్యాడ్ అగ్లీ క్రేజీ ఫైట్

బాక్సాఫీస్ వద్ద ఇద్దరు స్టార్ హీరోల మధ్య పోటీ అంటే.. అందులోనా గ్లోబల్ స్టార్‌డమ్ ఉన్న ప్రభాస్ కు దక్షిణాదిన సూపర్ ఫాలోయింగ్ అజిత్‌కుమార్ మధ్య అంటే చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఈ ఇద్దరు బాక్సాఫీస్ వద్ద ఒకేసారి బరిలోకి దిగుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నారు.అజిత్ కుమార్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గుడ్ బ్యాడ్ అగ్లీ . అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. టాలీవుడ్ టాప్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోంది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త లుక్ ఒకటి షేర్ చేశారు.కాగా ప్రభాస్ నటిస్తోన్న రాజాసాబ్ కూడా ఏప్రిల్ 10న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. గ్లోబల్ స్టార్‌డమ్ ఉన్న ప్రభాస్‌కు ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే అని తెలిసిందే. మరోవైపు అజిత్‌కుమార్‌కు తమిళంలో ఫ్యాన్ బేస్ చాలా ఎక్కువ. ఇక తెలుగులో కూడా గుడ్ బ్యాడ్ అగ్లీని భారీ స్థాయిలో విడుదల చేసే అవకాశాలున్నాయని ఇండస్ట్రీ సర్కిల్‌లో జోరుగా చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో మరి ప్రభాస్, అజిత్‌కుమార్ మధ్య ఎలాంటి ఫైట్ ఉండబోతున్నదన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది.




# మణిరత్నం సినిమాకు బాలకృష్ణ కూతురు నో

టాలీవుడ్ సీనియర్ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం డాకు మహరాజ్. ఈ సినిమాకు బాబీ దర్శకత్వం వహిస్తుండగా.. అగ్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న 'అన్‌స్టాపబుల్' షోకి డాకు మహరాజ్ టీం నుంచి దర్శకుడు బాబీ నిర్మాత వంశీ, మ్యూజిక్ డైరెక్టర్ థమన్ వచ్చి సందడి చేశారు. అయితే ఈ షోలో థమన్ అడిగిన పలు ప్రశ్నలకు బాలయ్య సమాధానమిచ్చారు. 'మీ ఇద్దరి అమ్మాయిల్లో ఎవరిని గారాబంగా పెంచారు?' అని థమన్ బాలయ్యని అడుగగా.. బాలయ్యా సమాధానమిస్తూ.. నా ఇద్దరు కూతుళ్లు బ్రాహ్మణి, తేజస్వినిలను తాను గారాబంగా పెంచానని అయితే తాను బ్రాహ్మణికి ఎక్కువగా భయపడతానని తెలిపారు. అయితే బ్రాహ్మణికి మణిరత్నం నుంచి ఒక సినిమా ఆఫర్ కూడా వచ్చిందని ఆయన తెలిపాడు. అయితే మణిరత్నం ఇచ్చిన ఆఫర్‌ని బ్రాహ్మణి రిజెక్ట్ చేసిందని చెప్పుకోచ్చారు. తనకు సినిమాలంటే అసలు ఆసక్తి లేదని అందుకే నో చెప్పిందని తెలిపాడు. అయితే నా చిన్న కూతురు తేజస్విని అయిన హీరోయిన్‌గా రాణిస్తుందని అనుకున్నాను కానీ ఆమె కేవలం అద్దంలో చూసుకుంటూ నటించేదని చెప్పుకోచ్చాడు బాలయ్య. ఇక నా తర్వాత సినిమాలలో మెగాస్టార్ చిరంజీవి అంటే బ్రాహ్మణికి చాలా ఇష్టమని బాలయ్య చెప్పుకోచ్చాడు.



# ట్రోల్స్‌తో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయా

## మీనాక్షి చౌదరి

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న భామల్లో ఒకరు మీనాక్షి చౌదరి. ఈ బ్యూటీ గతేడాది దళపతి విజయ్‌తో ది గోట్ సినిమాలో మెరిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత లక్కీ భాస్కర్‌తో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. అయితే ది గోట్ సినిమా ఈ బ్యూటీ మాత్రం ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. త్వరలోనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా రాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకులకు హాయ్ చెప్పనుంది. ఈ సినిమా జనవరి 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన లైఫ్‌లో ఎదుర్కొన్న కష్టతరమైన విషయాన్ని ఒకటి షేర్ చేసుకుంది. విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదలయ్యాక నా నటనపై ఆన్‌లైన్‌లో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ ట్రోల్స్‌తో వారంపాటు నేను డిప్రెషన్‌లోకి వెళ్లేలా చేశాయంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మీనాక్షి చౌదరి మరోవైపు జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి విడుదల చేసిన వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.



# అప్పటి దాకా గేమ్ ఛేంజర్ విడుదల చేయొద్దు

## శంకర్‌కు ఇండియన్ -3 టీం అల్టిమేటం

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ ఇండియన్ 3. భారతీయుడుకు కొనసాగింపుగా వస్తోన్న ఈ చిత్రంలో కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. మరోవైపు శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ హీరోగా నటిస్తోన్న గేమ్ ఛేంజర్ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో గేమ్ ఛేంజర్ విడుదలపై సందిగ్ధం నెలకొంది. దీనిక్కారణం పాపులర్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్ తీసుకున్న నిర్ణయమే. ఇండియన్ 3 షూటింగ్‌ను పూర్తి చేసి విడుదల చేసే వరకు తమిళనాడులో గేమ్ ఛేంజర్‌ను విడుదల చేయొద్దని శంకర్‌కు లైకా ప్రొడక్షన్స్ అల్టిమేటమ్ జారీ చేసింది. ఈ మేరకు లైకా ప్రొడక్షన్స్ తమిళ నిర్మాత మండలిని కలిసి ఫిర్యాదు చేసింది. అయితే ఇండియన్ 3కి సంబంధించి కొన్ని పోర్షన్లతోపాటు పాట చిత్రీకరణ పెండింగ్‌లో ఉండగా.. గేమ్ ఛేంజర్ విడుదల తర్వాత చిత్రీకరణ పూర్తి చేస్తానని శంకర్ లైకా టీంకు చెప్పినట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ విషయంపై శంకర్–లైకా ప్రొడక్షన్స్ మధ్య చర్చలు కొనసాగుతున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. ఈ నేపథ్యంలో మరి తమిళనాడులో గేమ్ ఛేంజర్ అనుకున్న సమయానికే విడుదలవుతుందా..? లేదా..? అనేది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

